విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 1, మే 2024 — 8 పేజీలు

అక్రమ మద్యం, నగదు పై ఫ్లయింగ్ స్క్వాడ్‌కు ఫిర్యాదు చేయండి :కలెక్టర్

విశాలాంధ్ర –చిత్తూరు: సాధారణ ఎన్నికలు 2024 ఎన్నికల ప్రవర్తన నియమావళి సంబంధించి నియమావళి ఉల్లంఘన లో భాగంగా చిత్తూరు జిల్లాలో ఎక్కడైనా అక్రమ మద్యం నిల్వలు, బహుమతులు ఓటర్లకు నగదు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం ఉన్న యెడల జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ కు సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ షన్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్క్వాడ్ శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కె.లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో పని చేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను రహస్యంగా ఉంచబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమాచారం అందించేవారు కె.లక్ష్మీ ప్రసన్న, శిక్షణ,డిప్యూటీ కలెక్టర్ చిత్తూరు ఫోన్ నెం 9603404789 శేషగిరి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఫోన్ నెం:9849962578, పి. కృష్ణ కిషోర్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఫోన్ నెం :8019396602,వై .విజయభాస్కర్, డివిజనల్ పరిపాలన అధికారిఫోన్ నెం:9491077011 పై ఫోన్ నెంబర్లకు సమాచారం అందించవలసిందిగా జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

ఎన్నికల విధుల్లో పాల్గొనడం మంచి అవకాశం

నిష్పక్షపాతంగా విధులు నిర్వహిద్దాం

- పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా

విశాలాంధ్ర–తిరుపతి: సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనడం మంచి అవకాశమని నిష్పక్షపాతంగా విధులు నిర్వహించి ప్రజాస్వామ్యానికి వన్నె తెద్దామని రాష్ట్ర ప్రత్యేక సాధారణ పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా పిలుపునిచ్చారు. తిరుపతి కలెక్టరేట్ లో మంగళవారం ఆయన ఎన్నికల నిర్వహణకు చేపడుతున్న చర్యలు, సన్నద్ధతపై తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్, అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు కే. జ్యోతి, కైలాస్ వాంఖడే, పోలీస్ అబ్జర్వర్ అరవింద్ సాల్వే లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ మోహన్ మిశ్రా మాట్లాడుతూ...ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీ అన్ని రకాల చర్యలు ప్రణాళికా బద్ధంగా ఎలక్షన్ కమిషన్ టైం లైన్, నిబంధనల మేరకు చేపడుతున్నందుకు వారిని అభినందిస్తున్నానన్నారు. ఎలాంటి హింసాత్మక, రీ పోల్ ఘటనలకు తావివ్వకుండా ఎన్నికల మార్గదర్శకాల మేరకు డీఈవో మొదలు బీఎల్వో దాకా అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని సూచించారు. ఎన్నికల విధులలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ భారత ఎన్నికల కమిషన్ నియంత్రణలో ఉన్నామని గుర్తెరగాలన్నారు. ఎవరి బాధ్యత వారు వందశాతం నిబద్ధతతో పనిచేసి, స్వేచ్ఛాయిత వాతావరణంలో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును పోలింగ్ రోజున వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో క్షేత్రస్థాయి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం అందేలా సమీక్షించుకుని తగు చర్యలు చేపట్టాలన్నారు. అక్రమ మద్యం, నగదు, డ్రగ్స్ తదితరాలు రవాణా, పంపిణీ జరగకుండా చెక్ పోస్టుల వద్ద తనిఖీ బృందాలు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకు మునుపు కలెక్టరు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... జిల్లాలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యల గురించి వివరించారు. జిల్లాలో 18,12,980 మంది ఓటర్లు ఉన్నారని, అందులో మహిళలు 9,29,466 మంది కాగా... పురుషులు 8,83,330 మంది ఉన్నారని, ఇతరులు 184 మంది, పీడబ్ల్యుడి ఓటర్లు 24,596 మంది ఉన్నారన్నారు. సర్వీస్ ఓటర్లు 862 మంది, మొదటిసారి ఓటు హక్కు కలిగిన వారు (18-19 సం.), 85 సం. లపైబడిన వారు 7,924 మంది ఉన్నారని వివరించారు. జిల్లాలో 2,130 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఆగ్జిలరీ పోలింగ్ కేంద్రాలు 10 కలిపి మొత్తం 2140 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. 696 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, 15 వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. కనీస మౌలిక సదుపాయాలు పోలింగ్ కేంద్రాలలో కల్పించడంతో పాటు నీడ, వీల్ చైర్స్, ర్యాంపు, మెడికల్ టీమ్ ఫ్లూయిడ్స్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా మేరకు చంద్రగిరి, తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గాలకు, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గానికి అదనపు బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతాయని తెలిపారు. ఆ మేరకు సీఈవో కార్యాలయం, బెల్ ఇంజనీర్లతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ పార్టీ 1 ం 5 ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 7చోట్ల అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు, 6 అంతర్ జిల్లాల చెక్ పోస్టులు, ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు 2 ఏర్పాటుతో, ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్టీ, జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ బృంద ఏర్పాటుతో విస్తృత తనిఖీలు చేపడుతున్నామని పేర్కొన్నారు. 16మంది నోడల్ ఆఫీసర్లను నియమించామని సంబంధిత అంశాలపై వారి విధులను నిర్వర్తిస్తున్నారని తెలిపారు. కమ్యూనికేషన్ ప్లాన్ ట్రాన్స్పోర్ట్ ప్లాన్ తదితరాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సీ-విజిల్ ద్వారా, ఇతర మార్గాల ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించామని వెల్లడించారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ(డీజీసీ) ఏర్పాటు చేశామని... ప్రతి రోజు రెండు సార్లు కమిటీ సమావేశమై సాధారణ పౌరుల వ్యాపారులకు సంబంధించిన నగదు సీజ్ అయి ఉంటే వాటి రికార్డులను స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మేరకు పరిశీలించి... సరిగా ఉంటే వారికి తిరిగి సొమ్మును వాపసు ఇవ్వడం జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు డీజీసీ నుంచి 44 కేసులకు గాను రూ. 83.78 లక్షలు సీజ్ చేసిన మొత్తం నుండి 43 కేసులను పరిష్కరించి రూ. 82.89 లక్షలను సంబంధిత వ్యక్తులకు సదరు సీజ్ చేసిన మొత్తాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఇక ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ మాట్లాడుతూ... ఇప్పటి వరకు ధన రూపేణా రూ.1.52 కోట్లు, రూ.51.97 లక్షలు విలువ చేసే మద్యం, ఫ్రీబిలు, విలువైన లోహాలు వంటివి అన్నీ కలిపి వెరసి మొత్తం రూ.19.65 కోట్లు విలువైన వాటిని సీజ్ చేశామన్నారు. ఈఎస్ఎంఎస్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. వివిధ ఎన్ఫోర్స్మెంట్ బృందాలు 24-7 క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నాయన్నారు. నగదు తరలింపు, మద్యం రవాణాపై నిఘా ఉంచుతున్నామన్నారు. రాత్రింబగళ్లూ పని చేసేలా కంట్రోల్ రూమ్ నుంచి సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి 774 కేసులు నమోదు చేశామన్నారు. వీటిలో 18 కేసులపై ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. 10 కేసులపై చార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన 600 కేసులు దర్యాప్తులో ఉన్నాయని... మరి కొన్ని రోజుల్లో వీటిని పూర్తి చేస్తామన్నారు. ఆయుధాలకు సంబందించి 505 ఉంటే 503 డిపాజిట్ చేయించామన్నారు. మిగిలిన రెండు లైసెన్సులు రద్దు చేసామని తెలిపారు. ఎన్నికలకు కేటాయించిన కేంద్ర బలగాలను అన్ని నియోజకవర్గాలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జేసీ ధ్యాన చంద్ర హెచ్ఎం, మున్సిపల్ కమిషనర్ అదితి సింగ్, డీఆర్వో పెంచల కిషోర్, అదనపు ఎస్పీ వెంకట్రావు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, జిల్లా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ర్యాండమైజేషన్ ప్రక్రియ సంతృప్తికరం

: కలెక్టరు ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర–తిరుపతి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ సంతృప్తికరంగా పూర్తి చేసినట్లు కలెక్టరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా మేరకు అవసరమయ్యే తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గ బ్యాలెట్ యూనిట్లకు మొదటి విడత సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను సార్వత్రిక ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్, కే జ్యోతి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సంతృప్తికరంగా పూర్తి చేశామన్నారు. తిరుపతి కలెక్టరేట్ లో మంగళవారం సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా మేరకు అవసరమయ్యే తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గ బ్యాలెట్ యూనిట్లకు మొదటి విడత సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. చంద్రగిరి, తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గాలకు కలిపి ఇంకా బ్యాలెట్ యూనిట్లు 1,133 అవసరం అవుతాయని రిజర్వ్ లో అందుబాటులో ఉన్న 682 పోను అదనంగా 451 అవసరమవుతాయన్నారు. అలాగే తిరుపతి పార్లమెంటు నియోజకవర్గానికి బ్యాలెట్ యూనిట్లు ఇంకా 2,566 అవసరం అవుతాయన్నారు. రిజర్వ్ లో ఉన్న 644 పోను అదనంగా 1,922 అవసరమవుతాయని ఆయన తెలిపారు. ఈ మేరకు సీఈవో కార్యాలయం, బెల్ ఇంజనీర్లతో సమన్వయం చేస్తున్నామన్నారు. రిజర్వ్ లో ఉన్న 656 బ్యాలెట్ యూనిట్లకు తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం కొరకు మొదటి విడత సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండ మైజేషన్ ప్రక్రియపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవీఎం నోడల్ అధికారి కోదండరామి రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సెక్షన్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

మే నెల సామాజిక పింఛన్‌లు డిబిటి ద్వారా

బ్యాంక్ అకౌంట్‌లకు జమ :కలెక్టర్

విశాలాంధ్ర – తిరుపతి: జిల్లాలో 2,70,390 మంది లబ్దిదారులకు సుమారు రూ.80.48 కోట్లు పంపిణీ మే1 నుండి పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈసిఐ మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమం దృష్ట్యా ఏప్రిల్ మాసానికి చెందిన మే నెలలో పంపిణీ చేయాల్సిన సామాజిక పెన్షన్ నగదును ఆధార్ లింక్డ్ బ్యాంక్ అకౌంట్లు ఉన్న లబ్ధిదారులకు డిబిటి ద్వారా వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుందని, సచివాలయాలకు వారు పెన్షన్ కొరకు రానవసరం లేకుండా ఆధార్ నెంబర్ తో లింక్ అయిన బ్యాంక్ అకౌంట్లకు పెన్షన్ లను డిబిటి పద్ధతి ద్వారా నేరుగా జమ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. జిల్లాలో వివిధ పెన్షన్ ల కింద మే నెలలో 2,70,390 మంది లబ్ధిదారులకు సుమారు రూ.80.48 కోట్లు పంపిణీ చేయాల్సి ఉండగా, 2,00,868 లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్లు ఆధార్ నెంబర్ తో లింక్ అయి ఉన్నాయని, వీరికి డిబిటి ద్వారా మే 01 వ తేదిన పెన్షన్ నగదు జమ చేయడం జరుగుతుందని, మిగిలిన 69,522 మందికి సైతం మే 01 వ తేదీనే సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షనర్ల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ పంపిణీ కార్యక్రమం ఎంపిడిఓ, మునిసిపల్ కమిషనర్‌ల ఆధ్వర్యంలో నిర్దేశించిన సచివాలయ పరిధిలో ఆయా సచివాలయ సిబ్బంది ద్వారా చేపట్టడం జరుగుతుందన్నారు. నగదు పంపిణీలో సాంకేతిక కారణాల ద్వారా బ్యాంక్ అకౌంట్ల కు నగదు జమ కాని పక్షంలో మే 01 వ తేది తరువాత పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి సచివాలయం అధికారుల ద్వారా నగదు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారులు పెన్షన్ కొరకు వ్యయ ప్రయాసలకోర్చి సచివాలయానికి రానవసరం లేదని తెలిపారు.

లోపలి పేజీలలో....

తిరుపతి సిపిఐ అభ్యర్థి మురళిని గెలిపించండి ..మెయిన్‌లో

ఎన్నికల కమిషన్ వైఫల్యంతోనే పుంగనూరులో అరాచకాలు ......8లో

శ్రీకాళహస్తిని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతాం: బొజ్జల సుధీర్ రెడ్డి ......6లో

భూగర్భ వనరులు విచ్చలవిడిగా దోపిడీ ......3లో

తెదేపాలో కొనసాగుతున్న చేరికలు

విశాలాంధ్ర – కుప్పం: తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు బేటప్ప నాయుడు, బాబు, చంద్రశేఖర్ హేమంబార్ గౌడు ఆధ్వర్యంలో ఓ ఎన్ కొత్తూరు పంచాయితీ లో సుమారు 25 మంది ఇతర పార్టీల నుంచి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువాలు వేసి అహ్వానించారు.ఈ కార్యక్రమం లో కె.ఎం నారాయణ, జ్యోతి ప్రకాష్, సదానంద మూర్తి జనసేన నేతలు నరేష్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

జోరందుకున్న టిడిపి ప్రచార కార్యక్రమం

విశాలాంధ్ర – పెళ్లకూరు :-మండలంలోని గ్రామంలో మంగళవారం జిల్లా ఉపా ధ్యక్షుడు వేలూరు మురళీ కృష్ణారెడ్డి, సిద్దుల నాయుడు, ఎద్దల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలోతెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమం జరిగింది. సూళ్లూరుపేట నియోజకవర్గ ఉమ్మడి శాసనసభ అభ్యర్థి నెలవల విజయశ్రీ మాజీ చైర్మన్ శిరసనం విజయభాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నెలవల విజయశ్రీ మాట్లాడుచూ గ్రామ సమస్యలకు సత్వర పరిష్కారించి అభివృద్ధికి దోహదపడతామని కావున ఒక ఓటు సైకిలు గుర్తుపై, మరో ఓటు కమలంపై వేసి ఎంపి అభ్యర్థి వరప్రసాద్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్ర మంలో మండల టిడిపి ప్రెసిడెంట్ సంచి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి దేవ రెడ్డి నాగేందర్ రెడ్డి, యువ నాయకుడు కళ్యాణ్ రెడ్డి , రంగినేని కృష్ణయ్య, ఉయ్యాల ప్రవీ ణు, ఏలూరు.హరిబాబు రెడ్డి, పేరం రమేష్ నాయుడు, చింతల సతీష్ చంద్ర, సురేష్ నాయుడు, దామర ప్రసాద్ నాయుడు, నూతలపాటి ప్రసాద్ నాయుడు, వట్టి కొండల శేఖర్ నాయుడు, హరి నాయుడు, రాజారెడ్డి కందమూడి.శివకుమార్ ,నరేంద్ర, చంద్రయ్య,యుగంధర్, ఉదయ నాయుడు, రాధా నాయుడు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చిల్లకూరు మండలంలో టిడిపి ప్రచారం

విశాలాంధ్ర-చిల్లకూరు: గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ మండలపరిధిలోని తిప్పగుంటపాళెం, తొణుకుమాల గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి గా చూడాలనే ఆశయంతో ముందుకు పోతున్నామన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు ఉభ్బారు వెంకటేశ్వరరెడ్డి స్వగ్రామం తిప్పగుంటపాళెం కావడంతో ప్రచారం హోరెత్తింది. రాష్ట్రనాయకులు గుండాల లీలావతి , నియోజకవర్గ నాయకులు దాసరి శైలజ , పచ్చావెంకటేశ్వర్లు నాయుడు, పూడిపర్తి ప్రవీణ్ రెడ్డి, కడివేడు భాస్కర రెడ్డి, అన్నం మునిశేఖర్ గౌడ్ తదితరులు విజయవంతం చేసారు. తోణుకుమాలలో మేకల కుమార్, నేలటూరు చిరంజీవి, నేలటూరు సుప్రజ, రావుల వెంకటేశ్వర్లు , మోమిడి వెంకట క్రిష్ణయ్య , మూగ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాశం అన్నంబాక మరియు చేడిమాల గ్రామాల ప్రచారానికి తమ బృందంతో తరలి వెళ్లారు.

డిగ్రీ కళాశాలలో ఘనంగా శ్రీ శ్రీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పలమనేరు : పట్టణంలోని శ్రీ వర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాకవి శ్రీశ్రీ జయంతిని పురస్కరించుకొని తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశులు మాట్లాడుతూ... రెండు పదుల వయసు దాటకనే సాహితీ ప్రస్థానాన్ని ప్రారంభించి బడుగు బలహీన వర్గాల నేపథ్యంలో శ్రీశ్రీ విప్లవ కవిగా అరసం అధ్యక్షుడిగా సినిమా రచయితగా ఎన్నో రచనలు చేసి తెలుగు సాహితీ ప్రస్థానంలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు తెలుగు విభాగాధిపతి డాక్టర్ వాసు మాట్లాడుతూఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకండని నిజం గ్రహించాలని తన కవిత్వం ద్వారా ప్రజలను మేల్కొలిపిన మహనీయుడు శ్రీ శ్రీ అన్నారు. మహాప్రస్థానం ,మరో ప్రపంచం కవితా సంపుటి ల ద్వారా ప్రజలను ఉత్తేజపరిచి జయభేరి మోగించిన ఘనుడిని తెలిపారు. తెలుగే జాతీయభాష కావాలన్నదే నా అభిమతం అని తెలుగు భాష పై అభిమానం చాటిన భాషాభిమాని శ్రీశ్రీ అన్నారు. మరణించి 41 సంవత్సరాలు దాటిన శ్రీశ్రీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. స్థల కాలాలు మారిన ఎదురుగాలులు వీచినా పరిస్థితిలో మార్పు వచ్చిందని అందరూ అనుకున్న శ్రీ శ్రీ సాహిత్యం జనుల నాలుకల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు సుజిని డాక్టర్ నందీశ్వరయ్య అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాజారెడ్డి నాటిన కలుపు మొక్క భూమన

దొంగ ఓట్లతో కొడుకు గెలుపు కోసం తండ్రి కృషి
ప్రజాస్వామ్యంగా ఒక్క ఎన్నికల్లోనైనా భూమన గెలిచారా.?
రోడ్ల విస్తరణ,అభివృద్ధి పేరుతో వేల కోట్లు దోపిడి
ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర -తిరుపతి :కడప సంస్కృతిని తీసుకువచ్చి దౌర్జన్యాలు, దోపిడీలు, భూకబ్జాలతో అక్రమార్జనకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన కరుణాకర్ రెడ్డి వైయస్ రాజారెడ్డి నాటిన కలుపు మొక్క అని విమర్శించారు. తనపై ఆరోపణలు చేస్తూ దెయ్యాలు వేదాల వల్లించినట్లు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. భూమన కరుణాకర్ రెడ్డి చేసిన విమర్శలపై స్పందిస్తూ మంగళవారం ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, జనసేన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, బిజెపి అధికార ప్రతినిధులు భాను ప్రకాష్ రెడ్డి సామంచి శ్రీనివాసులు మాట్లాడారు. 2019లో సుగుణమ్మను ఏమార్చి గెలిచిన ఆమెను బెదిరించి ఎమ్మెల్యే గావన్నికయ్యావని, ఒక్కసారి అన్న ప్రజాస్వామ్యబద్ధంగా ఏ ఎన్నికలలో గెలిచావో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ ఎన్నికలలో 50 డివిజన్లో ఒక్క నామినేషన్ కూడా వేయకుండా అడ్డుకొని అభ్యర్థులను ఇబ్బంది పెట్టారని, ఆ ఎన్నికలలో టిడిపి, జనసేన పోటీ చేసి ఉంటే గెలిచేవారు కాదని గుర్తు చేశారు. ఎంపీ ఎన్నికల్లో దొంగ ఓట్లతో గురుమూర్తి గెలుపు కోసం అధికరణ అడ్డం పెట్టకొని గెలవలేదని ప్రశ్నించారు. కడప నుంచి రౌడీలను గుండాలను తీసుకొచ్చి దాచుకున్నది ఎవరో ప్రజలకు తెలుసుఅని, కుట్ర రాజకీయాలకు భూమన నిదర్శనమని చెప్పారు. గత 40 సంవత్సరాలగా తిరుపతిలో స్థానికులుగా ఉంటూ రాజకీయంగా వ్యాపారంగా స్థిరపడ్డానని, చిత్తూరు జిల్లా నుంచి వలస వచ్చింది నేను కాదు కడప జిల్లా నుంచి వలస వచ్చింది భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబమన్నారు. రౌడీ రాజకీయం చేస్తూ వైయస్ రాజారెడ్డి పేరుతో తిరుపతిలో భూకబ్జాలు దాడులు చేయలేదని ప్రశ్నించారు. గతంలో ఎమ్మెల్యే వెంకటరమణ కిడ్నాప్ చేశారని ప్రజలందరూ అడ్డుకున్నారన్నారు. టీటీడీ, కార్పొరేషన్ లో కమిషన్ తీసుకుని విషయాన్ని గుర్తు చేశారు. రోడ్ల విస్తరణ పేరుతో కోట్లు కొల్లగొట్టారని మండిపడ్డారు. గరుడవారధి కమిషన్ కోసం ఆరు నెలలు నిలిపేసారని గుర్తు చేశారు. రాబోయేది ఎన్డీఏ ప్రభుత్వమేనని, టిడిఆర్ బాండ్లు లో తిన్న ప్రతి ఒక్క రూపాయి కక్కిస్తామన్నారు. తిరుపతిలో ఎవరు దౌర్జన్యాలు చేస్తున్నారో ప్రజలందరికీ తెలుసని, అరాచక శక్తులను తరిమికొట్టేందుకు సమయం ఆసన్నమైంది అన్నారు. వైసిపి పోలీసులకు కొమ్ముకాస్తూ మమల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, గతం వారం రోజులుగా వైసిపి అడ్డుకుంటూంటే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. వైసిపి దాడులపై ఎస్పీ కలెక్టర్ ఎలక్షన్ కమిషన్కు ఫిర్యాదు చేశామని, ఇకపై తమ జోలికి వస్తే ఊరికినే లేదని హెచ్చరించారు. జరిగిన అన్ని ఎన్నికల్లో ప్రజాస్వామ్యంగా జరగలేదని, జరిగిన అన్ని ఎన్నికలలో అవకతవకలు జరిగాయని, డివిజన్లో 200 మంది నామినేషన్లు వేశారని, ఎన్నికల విధులలో రాజ్యాంగబద్ధంగా నిర్వహించడం లేదని, అధికారులు ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలన్నారు. టిటిడి చైర్మన్ గా ఉన్న భూమన వెంకటేశ్వరస్వామికి, తిరుపతి ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టకొని భూమన విరదీగుతున్నారని 15 రోజుల్లో అధికారం కోల్పోవడం ఖాయమన్నారు. చిత్తూరు నుంచి ఒక్కరోడిని కూడా నేను తీసుకు రాలేదని, మాకు సంబంధించిన ఓటమి నాయకులు 1,50,000 మంది దాకా ఉన్నారని గుర్తు చేశారు. నేను నాన్ లోకల్ అని వైసీపీ నేతలు దుష్ప్రచారం ప్రజలు నమ్మే పరిస్థితులు లేరన్నారు. తిరుపతిలో పేదల భూములు కుటుంబంలోనే ఉన్నాయని, విద్యావంతురాలు డాక్టర్కు మేయర్ పదవి ఇచ్చి కుర్చీ లేకుండా చేశారని మండిపడ్డారు. తిరుపతిలో రౌడీలు రాజ్యమేలుతున్నారని మండిపడ్డారు. 257 బూతులలో కేంద్ర బలగాలతో ఎన్నికలు జరగాలన్నారు. తిరుపతిలో అరాచక చర్యలు వైసిపివి, రాజారెడ్డి మరో రూపం కరుణాకర్ రెడ్డి,తిరుపతిలో 35 ఓట్లు చేసిన ఘనుడు 34 ఏళ్ల అభినయ అన్నారు.తిరుమలలో తండ్రి తిరుపతిలో తన యుడు అన్ని విధాలుగా దోచుకుంటున్నారని ఆరోపించారు.అనుమతి ఉన్న ప్రచారాన్ని అధికారులు అడ్డుకుంటున్నారు. తిరుమల కొండపై చిన్న చిన్న వ్యాపారం బెదిరించి వారిని తమ వైపు తిప్పుకోలేదని ప్రశ్నించారు. ఇకపై రోజుకు ఒక ఐదు సంవత్సరాలలో మోసపోయిన నష్టపోయిన కుటుం బాలను రోడ్డు మీదకు తీసుకొచ్చి భూమన బాధిత కుటుంబం ద్వారా వీళ్ళ చేసిన అరాచకలను తెరమీదకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. టిడిపి నాయకులు బిజీ కే యాదవ్, సుర సుధాకర్ రెడ్డి, ఊకా విజయ్ కుమార్, పుష్పవతి యాదవ్, జనసేన నాయకులు రాజారెడ్డి, రాజేష్ యాదవ్, ఆకేపాటి సుభాషిని, బిజెపి నాయకులు వరప్రసాద్, పొన్నగంట భాస్కర్, అన్నా రామచంద్రయ్య, అన్నా సంధ్యా యాదవ్, కీర్తి, ఆనంద్ పాల్గొన్నారు.

చల్లా రామచంద్రారెడ్డిని గెలిపించండి
వీణరెడ్డి

విశాలాంధ్ర-పుంగనూరు: ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పుంగనూరు నుండి చల్లా రామచంద్రారెడ్డి పోటీ చేస్తుండడంతో వారి సోదరి శ్రీమతి వీణరెడ్డి మంగళవారం రోజున చల్లా రామచంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని సుగాళ్ళిట్ట గ్రామంలో పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీలకు గౌరవం దక్కాలన్న రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా మహిళలు అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు ఈ ఎన్నికల్లో గెలవాల్సిన అవసరం ఉందన్నారు చంద్రబాబునాయుడు గెలిచిన వెంటనే మహిళా సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి మహిళాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు అందులో భాగంగానే సూపర్ సిక్స్ పథకాలను మహిళల కోసమే తెలుగుదేశం పార్టీ ప్రకటించడం జరిగిందన్నారు నియోజకవర్గంలో ప్రజలు సుఖసంతోషాలతో ప్రశాంతంగా జీవించాలంటే తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీని ఎన్నుకొని మే 13న జరిగే ఎన్నికల్లో చల్లా రామచంద్రారెడ్డిని భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని అదే విధంగా ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని కూడా గెలిపించాలని కోరుతున్నామన్నారు గంలో జరుగుతున్న దౌర్జన్యాలు గుండాయిజం రౌడీయిజం భూకబ్జాలు పోవాలంటే వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం మనందరికీ ఉందన్నారు నియోజకవర్గంలో ప్రశాంతంగా జీవించే పరిస్థితి ఈ వైసీపీ ప్రభుత్వ పాలల్లో లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు నిన్నటి రోజున సదుం మండలంలో జరిగిన సంఘటనను ఖండిస్తున్నామన్నారు ప్రజాస్వామ్యంలో ఎవరైనా సరే ఎక్కడినుండి అయినా పోటీ చేయవచ్చు ఎన్నికల్లో గెలవడం కోసం ప్రచారం చేసుకుని స్వేచ్ఛ ఉందన్నారు ప్రచారంకి వెళ్లిన బీసీవై పార్టీ నాయకులపై దౌర్జన్యకాండ చేసి వారు వాహనాలు ధ్వంసం చేయడం చాలా బాధాకరమన్నారు ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ఎన్నికల కమిషన్ ప్రత్యేక శ్రద్ధ వహించి దానికి కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకుని ఎన్నికల్లో పోటీ చేశా అర్హత లేకుండా చేయాలని కోరుతున్నామా అన్నారు రాజ్యాంగబద్ధంగా జరిగే ఎన్నికల్లో చేర్పుగా ప్రతి ఒక్కరు పోలింగ్ బూత్ కు వచ్చి ఓటు వినియోగించుకోవాలని తద్వారా రాజ్యాంగ విలువలను కాపాడుకోవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన పార్టీ మండల అధ్యక్షులు విరుపాక్షి నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు కవిత జోనల్ కమిటీ సభ్యులు చైతన్య రాయల్ ఉపాధ్యక్షుడు సుబ్బు ప్రధాన కార్యదర్శి హరినాయక్ నాయకులు ప్రసాద్ స్వామి క్లస్టర్ గంగాధర్ కృష్ణా నాయక్ రాఘవ బాలాజీ నాయక్ రూపేంద్ర నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారంజక పాలన
సీఎం జగనన్న తోనే సాధ్యం
చంద్రగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర – రామచంద్రాపురం : ప్రజారంజక పాలన జగనన్నకే సాధ్యమని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రామచంద్రాపురం మండలం అనుప్పల్లి పంచాయతీలో మన ఊరికి మన మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ముందుగా సత్రంకు చేరుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి వైసిపి శ్రేణులు, యువత ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సత్రం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ ఆద్యంతం ఉత్సాహ భరితంగా సాగింది. మోహిత్ రెడ్డి కూడా బైక్ నడుపుతూ యువతలో ఉత్సాహం నింపారు.

ప్రకృతిపై 'మెగా' పగ

భూగర్భ వనరులు విచ్చలవిడిగా దోపిడీ

సొంత క్రషర్లు, క్వారీలు, తారు ప్లాంట్లతో కాలుష్యం -బాధిత గ్రామాల ఆందోళన

విశాలాంధ్ర–తొట్టంబేడు : జాతీయ రహదారి పనుల విస్తరణ పేరిట ప్రముఖ మెగా సంస్థ ప్రకృతిపై పగబట్టింది. భూగర్భ వనరులను కొల్లగొట్టడమే లక్ష్యంగా ఆక్రమాలకు పాల్పడుతోంది. ఆ సంస్థ స్వార్ధానికి చెరువులు, భూములు, రహదారులు ఛిద్రమవుతున్నాయి. ఏకంగా అమాయకుల ప్రాణాలు కోల్పోతున్నా మొండిగా ముందుకే వెళుతోంది. నాయుడుపేట- తిరుపతి మార్గంలో జాతీయ రహదారిని పూర్తి చేసి ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలను నివారించొచ్చన్న మానవతా దృక్పథంతో ప్రజలు తమ భూముల్లో, చెరువుల్లో మట్టిని, గ్రానైట్స్ తవ్వుకునేందుకు అవకాశ మిచ్చిన పాపానికి వారి ప్రాణాలకు ఎసరు పెడుతోంది. అంతటితో ఆగకుండా పరిమితికి మించి తవ్వకాలు, బ్లాస్టింగ్లు, క్రషింగ్ లు చేస్తూ పర్యావరణానికి పెనుముప్పు తెచ్చిపెడుతోంది. ఇదేంటని ప్రశ్నించే వారిపై అధికారబలంతో ఉక్కుపాదం మోపుతోంది. మెగా అక్రమాలపై ఏ అధికారి కానీ ముందుకు రాని పరిస్థితి. దీంతో మెగా సంస్థ చేసే అక్రమాలకు హద్దూ అదుపూ లేకుండా పోతోంది. మెగా యాజవ న్యానికి స్థానిక అధికార పార్టీ నేతల అండతో పాటు పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం ఆశీస్సులు మెండుగా ఉండటంతో వారు ఆడిందే ఆటగా, పాడిందే పాటగా మారుతోందన్న విమర్శలు ఉన్నాయి.సొంత క్రషర్లు, క్వారీలు, తారు ప్లాంట్లతో కాలుష్యంనాయుడుపేట-మదనపల్లి జాతీయ రహదారిని 170 కిలోమీటర్ల మేర విస్తరించే సమయంలో మెగా సంస్థకు రాయి, మట్టి, కంకర, గ్రానైట్, తారు తదితరాల అవసరం ఎంతైనా ఉంటుంది. రహదారి అంచనా వ్యయం సుమారు రూ.5 వేల కోట్లులోనే వీటన్నింటినీ సమకూర్చు కోవాల్సి ఉంటుంది. అయితే మెగా సంస్థ తన స్వార్థం కోసం రైతుల వద్ద బలవంతంగా భూములు లాక్కుని తానే స్వయంగా తారు, క్రష ర్, క్వారీలను ఏర్పాటు చేసుకుంది. అవి కూడా జాతీయ రహదారికి సమీపంలోని గ్రామాల వద్ద ఏర్పాటు చేసుకోవడంతో ప్రజలు, పర్యా వరణానికి ముప్పు ఏర్పడుతోంది. తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం లింగమనాయుడు పల్లి వద్ద ఆ గ్రామానికి అనుకునే సొంత తారు , క్వారీ, క్రషర్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుంది. నిత్యం తవ్వకాలు, బ్లాస్టింగ్లు చేస్తుండటంతో లింగమనాయుడుపల్లితో పాటు సమీప గ్రామాల ప్రజలు కాలుష్యం బారినపడుతున్నారు. బ్లాస్టింగ్ల కోసం కంప్రెషర్లతో కాకుండా పవర్ బోర్లతో రంధ్రాలు వేస్తుండటంతో ఇళ్లల్లో వైబ్రేషన్లు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. లింగమనాయుడుపల్లి, కురవకనేరి, గుమ్మడిగుంట, క్రైస్తవమిట్ట, దొమ్మరపాళెం, తాటిపర్తి, మల్లిగుంట, రౌతు సూరమాల గ్రామాల్లోని పలు దాబా ఇళ్లు బ్లాస్టింగ్ వల్ల బీటలు వారాయి. అంతేకాకుండా గాలి కాలుష్యం, నీటి కాలుష్యం మూలాన ప్రజలు దీర్ఘకాలిక శ్వాస కోస ఇబ్బందులు పడుతున్నారు. లింగమనాయుడుపల్లిలో కలుషిత నీరు తాగుతూ చాలా మంది కిడ్నీ రోగాల బారినపడ్డారు. గడిచిన ఆర్నెళ్ల కాలంలో లింగమనాయుడుపల్లిలో రత్నయ్య, సురేంద్ర, వెంటకనుబ్బయ్య, లోకనాథంనాయ డు కిడ్నీ ఫెయిల్యూర్ తో మృతి చెందారు. ముకుంద అనే బాలుడు ప్రాణాలు నిలుపుకునేందుకు ఆసుపత్రిలో పోరాడుతున్నపరిస్థితి.బాధిత గ్రామాల ఆందోళన మెగా అక్రమ చర్యలను చూసీ చూసి విసిగి వేశారి పోయిన లింగమనాయుడుపల్లి, కురవకనేరి గ్రామస్తులు మంగళవారం మెగా ప్లాంట్ల వద్ద నిరసనకు దిగారు. వెంటనే పనులు ఆపాలనీ, ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆక్షేపించారు. మీస్వార్థం కారణంగా 30 యేళ్లకే, కిడ్నీలు, ఊపిరితిత్తులు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పవర్ బోర్లతో డ్రిల్లింగ్, బాంబ్ బ్లాస్టింగ్ కారణంగా నిత్యం భూకంపం వచ్చినట్లు భయంతో గడుపుతున్నామని గ్రామస్తులు వాపోయారు. బ్లాస్టింగ్ కారణంగా ఇళ్లన్నీ బీటలు వారాయనీ, రేపో మాపో కూలిపోయే ఎలా ఉన్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పనులు ఆపేయాలంటూ డిమాండ్ చేశారు. అయితే మెగా యాజమాన్యం నుంచి ఫోన్ కబురందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి నిరసన తెలుపుతున్న గ్రామస్తులను అడ్డుకున్నారు. నిరసన విరమించకుంటే కేసులు పెడతామని బెదిరించడంతో గ్రామస్తులు చేసేది లేక ఇళ్లకు తిరిగి వెళ్లిపోవాల్సి రావడం బాధాకారం.

ఒక్క సారి ఆదరించండి
అండగా ఉంటాం: వైకాపా నేతలు

విశాలాంధ్ర – చిత్తూరు : రామకుప్పం చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎంఎల్సీ భరత్ ను ఒక్కసారి ఆశీర్వాదించి రానున్న ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గ వైసీపీ శాసనసభ అభ్యర్థి గా పోటీ చేస్తున్న భరత్ ను గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటామని కుప్పం నియోజకవర్గ మైనారిటీ అధ్యక్ష్యులు మరియు మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా ప్రజలను కోరారు సోమవారం మండల పరిధిలోని గొరివిమాకన పల్లి పంచాయతీ కి చెందిన గ్రామాల లో ఇంటింటికి తిరుగుతూ మా నమ్మకం నువ్వే జగనన్న అనే నినాదంతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని అదేవిధంగా భరత్ ను ఆశీర్వాదించి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుంటే మంత్రిగా భాద్యతలు అప్పగించడం జరుగుతుందని జగన్మోహన్ ఇప్పటికే ప్రకటించారని నియోజకవర్గ అభివృద్ధి కి అన్ని విధాలా ఆదుకుని అభివృద్ధి కి తన వంతు సహయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమం లో మండల మైనారిటీ అధ్యక్షులు నయాజ్, ఎంపీటీసీ తజమ్ముల్ పాషా, గొరివిమాకన పల్లి సర్పంచ్ అశోక్ రెడ్డి, ఏజాజ్, మరియు వైసీపీ నేతలు లాయర్ తస్వీద్ బాషా, అబ్దుల్ ఘనీ, అబ్దుల్లా, తబ్రేజ్, హొటల్ అజీజ్, తదితరులు పాల్గొన్నారు

వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరిక

విశాలాంధ్ర - రేణిగుంట : తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ కార్యాలయం నందు తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ సమక్షంలో వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. అందులో ఆటోనగర్ 2వ వార్డు నుంచి చల్ల కలై సెల్వం,గోపి,శంకర్ రెడ్డి,వీరయ్య, దశరథ,మనోహర్ నాయుడు, వెంకటేష్, రాజు,సుధాకర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి,రామచంద్ర, రామరాజు,రాము,కుట్టి,దాసు నాయుడు,శివశంకర్ రెడ్డి,వికే లక్ష్మణ్, అర్జున్, వెంకటేష్,కృష్ణ, సృజన్,సుబ్బారావు చౌదరి వీరందరూ కలిసి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జి నరసింహ యాదవ్ సమక్షంలో చేరడం జరిగింది.నరసింహ యాదవ్ మాట్లాడుతూ.తిరుపతి నియోజకవర్గం అసెంబ్లీ ఎన్డీఏ కూటమి జనసేన పార్టీ అభ్యర్థి ఆరణిశ్రీనివాసులు గత వారం రోజులుగా నియోజకవర్గమంతా సుడిగాలి పర్యటనతో ప్రచారం చేస్తున్న సమయంలో అభినయ్ రెడ్డి ఓర్వలేక వైసీపీ మూకలు గత నాలుగు రోజులుగా ప్రీప్లాన్తో తిరుపతిలోని బైరాగి పట్టడి యాదవ కాలనీ కొర్లగుంట మారుతి నగర్, గిరిపురం ఏరియా నందు గొడవలు సృష్టిస్తూ ప్రచారానికి అడ్డు తగులుతున్నదాన్ని వైసిపి కార్యకర్తలు నాయకులు ఓటమి భయంతో ఈ విధమైన అరాచక శక్తులు ప్రచారాన్ని కూడా అడుతగలడం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్న వారిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్య అతిథులుగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆరని శ్రీనివాసులు మరియు ఇంచార్జ్ సుగుణమ్మ, మాజీ శాసనసభ్యులు మోహన్ , క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణ యాదవ్, రాష్ట్ర నాయకులు మబ్బు దేవ నారాయణ రెడ్డి, ఊక విజయ్ కుమార్, జనసేన జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్,రాష్ట్ర కార్యదర్శి దంపూర్ భాస్కర్, మహిళ నాయకురాలు పుష్పావతి,టౌన్ అధ్యక్షులు చినబాబు, జిల్లా కార్యదర్శి యశ్వంత్ , రామ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పెంచలయ్య,జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Format C-1

(for the candidate to publish in the Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No 536 of 2011 (Public Interest Foundation & others Vs. Union of India & Anr.)

Name and address of the Candidate - **CHEVIREDDY MOHITH REDDY, Old D. No. 1-04, New Door No. 1-32, Thummalagunta Village & Post, Tirupati Rural Mandal, Tirupati District, Andhra Pradesh - 517502**

Name of Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**

Name of the Election: **GENERAL ELECTIONS TO THE LEGISLATIVE ASSEMBLY ANDHRA PRADESH STATE 2024**

Name of the Constituency: **166- CHANDRAGIRI ASSEMBLY CONSTITUENCY**

Sl. No	Name of the Court	Case No & Dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1	Principal Junior Civil Judge Court, Tirupati	FIR No.189 /2023 of Chandra giri P.S., Dated: 06.08.2023	Investigation Pending	Under Section 341283 R/w 34 IPC. The case is registered against me and others on the basis of report given by M. Purushotham Naidu HC., 723/TPT. It is alleged that I along with others had gone a rally near Chandragiri Clock Tower with black flags without raising any slogans without obtaining necessary permissions and gathered a crowd and caused inconvenience to the vehicular traffic.

(Sd/- CHEVIREDDY MOHITH REDDY)

166- CHANDRAGIRI ASSEMBLY CONSTITUENCY

ఎన్నికల పోరు-ప్రచార జోరు

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : ఎన్నికల గడువు సమీపిస్తుండడంతో రాజకీయ పార్టీలు ప్రచార వేగాన్ని ముమ్మరం చేశారు. తమ ప్రత్యర్థులెవరో తేలిపోవడంతో ఆయా పార్టీల అభ్యర్థులు పూర్తిస్థాయిలో ప్రచార వ్యూహాలకు పదును పెడుతున్నారు. నామినేషన్ల ఘట్టం పూర్తికావడంతో తమ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పూర్తి స్థాయిలో రంగంలో దిగుతున్నారు. ప్రధాన పార్టీల నేతలంతా ప్రచారానికి జోరు పెంచారు. మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యవేడు నియోజకవర్గం జే సి ఎస్ ఇన్చార్జి వేలూరు రాకేష్ ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి నూకతోటి రాజేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆలత్తూరు, పెల్లేటి వారి కండ్రిగ, ఆలత్తూరు పార్లపల్లి, పుత్తేరి, గిరిజన కాలనీలలో పల్లమాల పంచాయతీలను ఉపగ్రామాలు, కొత్తపాలెం, పార్లపల్లి, తిమ్మ భూపాలపురం, గ్రామాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు పై ప్రజలకు వివరించారు. సంక్షేమ కావాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు, ప్రతిపక్ష నాయకుల బూకపు మాటలు నమ్మి మోసపోవద్దు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చెందాలంటే జగన్మోహన్ రెడ్డి పరిపాల రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ బండిముని కృష్ణారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మణినాయుడు, సీనియర్ నాయకుడు అరణి సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హరినాథ్ రెడ్డి, జె సి ఎ స్ మండల కన్వీనర్ అందేన భాస్కర్ రెడ్డి, తిరుపతి పార్లమెంటరీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె ఎం రాజా,సురుటు పల్లి దేవస్థానం బోర్డు మెంబర్ అజయ్ కుమార్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కేతారి హరి ప్రసాద్, జయచంద్ర నాయుడు, మాజీ సర్పంచ్ జి గురవయ్య, బి ఎన్ కండ్రిగ పంచాయతీ సర్పంచ్ బి వెంకటమ్మ, ఆనంద రెడ్డి, చంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి, మోహన్, గాజుల పెళ్లూరు సర్పంచ్ గంగయ్య, సురేష్, కార్యకర్తలు నాయకులు జగన్మోహన్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

టిడిపిని వీడి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర – పెద్దపంజాణి : మండలం లోని ముత్తుకూరు గ్రామ పంచాయతీకి సంబం ధించిన పోలేపల్లి బ్రాహ్మణపల్లి, నెర్నిపల్లి, ముత్తుకూరు గ్రామాలకు చెందిన సుమారు 70 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీని వీడి వెంకటేగౌడ గారి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్. వెంకటేగౌడ ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా జనరంజక పాలన అందిస్తున్న వైయస్ జగన్ గారిని మరోసారి ముఖ్యమంత్రి గా చేసుకోవాలని తెలియజేసి ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న నన్ను వెంకటేగౌడ,ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న రెడ్డెప్పన్నను కూడా కూడా ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ ప్రజలను కోరారు

ఓటర్ స్లిప్ లు సకాలంలో అందజేయండి:తహశీల్దార్

విశాలాంధ్ర – సోమల : సోమల మండలం లో మంగళవారం నాడు స్థానిక రెవిన్యూ కార్యాలయం లో స్థానిక వి. ఆర్. ఓ, లు మరియు బి. ఎల్. ఓ. లతో తహసీల్దార్ నాగరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మే 13 వ తేదీన రాష్ట్రం లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఎన్నికలు సంఘం ఆదేశాల మేరకు స్థానిక మండలం లో ఓటు హక్కు ను ఓటర్లు సులభంగా తమ ఓటు ను వినియోగించు కోవాలనే ఉద్దేశం తో ప్రతి బి. ఎల్. ఒ. తమ పరిధి లోని ఓటర్లు కు ఓటు గుర్తింపు పేపర్ ను అందజేయాలని సూచించారు. అలాగే ఓటరు స్లిప్ లను అధికారులు సూచించిన వారు మాత్రమే ఓటర్లు కు అందజేయాలని కోరారు. అలా కాకుండా ఇతరులు చే అందజేయరాదు. ఆలా కాకుండా ఇతరులు ద్వారా అందజేసిన యడల వారిపై ఉన్నత అధికారులు తెలియజేసి వారిపై న శాఖ పరమైన చర్యలు తీసుకొంటామని తెలియజేసారు.

పూర్వ వైభవంతో టిడిపి కళకళ

వంద మంది టీడీపీలో చేరిక

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : రూరల్ మండలంలోని, వేడాం పంచాయతీ నుంచి 100 మంది టీడీపీలో చేరారు. వీరికి శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ –జనసేన – బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రోజు రోజుకు శ్రీకాళహస్తి టీడీపీలోకి వలసలు వెల్లువెత్తుతున్నది. వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ మరింత పుంజుకుంటుండటంతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నాటి మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో లా తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం సంతరించుకుంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో చేరికలు అధికమవ్వడంతో పార్టీ మరింత పటిష్టమవుతోంది. మంగళవారం వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న వారిలో కామినేటి బాలసుబ్రమణ్యం, సుధాకర్, ఎం.సుబ్రహ్మణ్యం, వార్డు మెంబెర్ చిన్నారామయ్య, అక్బర్, శివకుమార్, సునీల్, గోవర్ధన్, ప్రవీణ్, గుణ ఉన్నారు. అలాగే తొట్టంబేడు మండలం, పెద్ద కనపర్తి నుంచి పల్లమాల సురేష్, మరో 50 మంది తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధికై గోపాల్ అన్న పాలన మళ్లీ తిరిగి రావాలంటే అది కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తోనే సాధ్యమని భావించి టిడిపిలో చేరామని తెలిపారు.

థామస్‌ను గెలిపించండి

విశాలాంధ్ర– కార్వేటి నగరం : డాక్టర్ థామస్ ను ఎమ్మెల్యేగా సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్ ఆధ్వర్యంలో ఓటర్లను కోరారు. మంగళవారం మండలంలోని ఎల్ ఆర్ పేట పంచాయతీ పరిధిలో ఇంటింటా ప్రచారం నిర్వహించి,సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందన్నారు.ఓట్లంత సైకిల్ గుర్తుపై ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు సిఎంగా ఉంటే యువతకు ఉపాధి అవకాశాలు ఉంటుందన్నారు. ఎంపీగా దగ్గు మన ప్రసాదరావుకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్యనిర్వాహకా కార్యదర్శి జనార్ధన్ రాజు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వరరాజు, ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి,బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, నాయకులు కుమారస్వామి రాజు,సందని, రాజా, తదితరులు పాల్గొన్నారు.

మహాకవి శ్రీశ్రీ కి ఘన నివాళి



విశాలాంధ్ర–పలమనేరు : మహాకవి శ్రీశ్రీకి తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళా మందిరంలో మంగళ వారం ఘన నివాళులు అర్పించారు శ్రీశ్రీ రచనలు మహాప్రస్థానం ,ఖడ్గ సృష్టి, సిప్రాలి మొదలగు పుస్తకాలను ఆయన చిత్రపటం ముందుంచి నివాళులర్పిం చారు ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు తులసినాథనాయుడు మాట్లాడుతూ ఆకాశమార్గాన హద్దువిడిగా వెళ్లిపోయే కవిత జగన్నాధరథాన్ని భూమార్గం పట్టించిన ధీశాలి శ్రీశ్రీ అన్నారు .ప్రజా సమస్యలను కష్టజీవుల వెతలను తమ రచనల ద్వారా వెలుగొత్తి చాటి పరిష్కారాల చూపడానికి నేటి కవులు రచయితలు, శ్రీశ్రీని స్ఫూర్తిగా తీసుకొని కృషి చేయాలి అన్నారు ప్రముఖ కవులు మాధవరెడ్డి జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి లు మాట్లా డుతూ శ్రీశ్రీ అభ్యుదయ రచనలే కాకుండా ప్రణయ గీతాలు వేదనాభరిత గీతాలు దేశభక్తి గీతాలు భక్తి పాటలు కూడా రచించి ప్రజలకు చేరువ చేయడం జరిగిందన్నారు .ఆధునిక కవులకు శ్రీశ్రీ మార్గదర్శకుడు అయ్యారని అన్నారు .ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప చంద్రశేఖరయ్య హర్షిత పాల్గొన్నారు

తమ ఓట్లను చీల్చ డానికే గుంపులుగా బరిలో

అభ్యర్థులను దింపిన వైసిపి

గుర్తులను పరిశీలించి మార్పు చేయాలంటూ ఈసీకి విన్నపం

ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ హిట్ - జనసేన పార్టీ నేతలు

విశాలాంధ్ర –తిరుపతి : జనసేన పార్టీ ఓట్లను చీల్చి వైకాపా గెలవాలనే కుట్రతో ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థులను .. భారీ సంఖ్యలో నామినేషన్లను వేయించి.. అలాగే గ్లాసు గుర్తు పోలిన పెన్ స్టాండ్ , బకెట్ లాంటి గుర్తులను అలాగే తమ తిరుపతి ఉమ్మడి జనసేన అభ్యర్థి ఆరని శ్రీనివాసులు లాంటి పోలిన వ్యక్తి ఆలూరు శ్రీనివాసులు చేత నామినేషన్ వేయించి .వరుస సంఖ్య ఆరని ది 3 అయితే ఆలూరుది 4 గా బ్యాలెట్ పేపర్ లో ఓటర్లను కన్ఫ్యూజ్ చేస్తూ జనసేన ఓట్లను చీల్చాలని కుట్ర తో పథకం ప్రకారం వైకాపా చేత ప్రణాళిక సిద్ధమైనట్లు తమకు అనుమానంగా ఉందని.. జనసేన పార్టీ తిరుపతి నేతలు కిరణ్ రాయల్ , రాజారెడ్డి , ఆకే పార్టీ సుభాషిని , సుమన్ బాబు లు బాధాకరమైన ఆరోపణలు చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో మంగళవారం మీడియా ముందు వారు గాజు గ్లాసు ను చూపిస్తూ.. ఓటర్లు ఓటు వేసే ముందు గుర్తును మరియు అభ్యర్థి పేరును క్షుణ్ణంగా పరిశీలించి ఓటు వేయాలని అభ్యర్థించారు.తిరుపతి శాసనసభ స్థానానికి దాదాపు 46 మంది బరిలో ఉన్నారని ఇందులో 25 మంది ఫ్యాన్ పార్టీ ఫ్యాన్స్ అని.... వచ్చిన చిక్కుల్లా వీరి వల్లేనని ఓటర్ల కు తెలియజేశారు.వైసీపీకి ఓడిపోతామన్న భయమా లేక గెలిచిపోతామన్న ధీమానా అంటూ చురకలు విసిరారు. వైకాపా నవరత్నాల మేనిఫెస్టో చివరికి బుస్సయిందని విమర్శించారు. లేటెస్టా ఉమ్మడి పార్టీల మేనిఫెస్టో సూపర్ హిట్ అయిందని కొనియాడారు. ఈసీ పై తమకు నమ్మకం ఉందన్నారు. కానీ ఈ పాలక పక్షం పైనే అనుమానమని స్పష్టం చేస్తూ... దయచేసి ఎలక్షన్ కమిషన్ వారు గుర్తులున్నామార్చండి లేదా సమస్యగా కన్ఫ్యూజన్ గా ఉన్న అభ్యర్థులను వారి గుర్తులను చివరి వరుసలో చేర్చాలంటూ కోరారు. ఈ బటన్ ముఖ్యమంత్రి త్వరలో ఇంటికి వెళ్లడం ఖాయమన్నారు ఈ విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు రాజేష్ ఆచారి, సాయిదేవ్ యాదవ్, చందన, ఆది, రాజేంద్ర, భాను పాల్గొన్నారు.

కనుల విందుగా స్నపనతిరుమంజనం

విశాలాంధ్ర – కార్వేటినగరం: కార్వేటినగరంలో ప్రసిద్ధి శ్రీవేణు గోపాలస్వామి ఆలయంలో వసంతోత్సవంలో భాగంగా రెండవ రోజైన మంగళవారం, ఉదయం సుప్రభాత సేవతో స్వామి వారిని మేల్కొలిపి శుద్ధి, తోమాల, అర్చన కొలువు తదితర నిత్యకైంక ర్యాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించారు. వసంతోత్సవం సందర్భంగా రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామివార్లను వసంతమండపం వద్దకు వేంచేసి స్నపన తిరుమంజనం నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో సూపరింటెండెంట్ రమేష్బాబు, ఆలయ అధికారి సురేష్ కుమార్, అర్చకులు గోపాలాచారి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేదురుమల్లి సమక్షంలో వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-వెంకటగిరి : వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో వెంకటగిరి రూరల్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్తీ రెడ్డి శ్రీవాసులు రెడ్డి , అంకయ్యల ఆధ్వర్యంలో జంగాలిపల్లి గ్రామ పంచాయతీ ముద్దంపల్లి గ్రామ నుండి సుమారు 20 కుటుంబాలు పైచిలుకు తెలుగుదేశం పార్టీ వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వారందరికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారితో మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి విచ్చేసిన నాయకులకు,కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటానని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.

పల్లెల్లో ఎన్నికల ప్రచారం

:కురుగొండ్ల లక్ష్మి సాయి ప్రియా

విశాలాంధ్ర - వెంకటగిరి : డక్కిలి మండలం మోపూరు, దందోలు, నడింపల్లి, డి.ఉప్పరపల్లి పంచాయితీలలో తండ్రికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేస్తున్న కురుగొండ్ల లక్ష్మి సాయిప్రియ గ్రామాలలో ప్రజలు చూపిస్తున్న ఆదరణను చూస్తుంటే నాన్న చేసిన అభివృద్ధి ఏంటో అర్థం అవుతుందన్నారు. ఈ గ్రామంలోకి వచ్చే తారు రోడ్డు మీ నాన్న పుణ్యమే అంటుంటే నాకు చాలా సంతోషం గా ఉందన్నారు. ఈ ఐదు సంవత్సరాలు గ్రామాలలో చేసి అభివృద్ధి ఏమి లేదు, కనీసం సాయంత్రం చీకటి పడినప్పుడు వీధులలో తిరగాలంటే లైట్లు లేక గ్రామాలను అంధకారంలో వైసీపీ ప్రభుత్వం నెట్టేసిందన్నారు. స్థానిక సంస్థలలో ప్రజల చేత ఎన్నుకొన్న సర్పంచులు గ్రామ అభివృద్ధి చెయ్యాలన్న వారికి వచ్చే సెంట్రల్ గవర్నమెంట్ నిధులను కూడ జగన్ ప్రభుత్వం తన స్వంత వ్యవహారాలకు వాడుకొని సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చేశారన్నారు. ఇవన్నీ గుర్తు పెట్టుకొని ఓటు అనే ఆయుధంతో వైసీపీకి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జి, యూనిట్ ఇంచార్జీలు, మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతికి నివాళి

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని పూల తోట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బలరామనాయుడు (80)అనారోగ్య కారణంతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట చెంగాలమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, మంగళవారం బలరామ నాయుడు పార్థవ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితోపాటు వైకాపా నాయకులు మునస్వామి నాయుడు, భాస్కరరెడ్డి,గోపిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి,మధురెడ్డి,బాబు నాయుడు, జడ్పిటీసీ రమేష్ ఉన్నారు.

వడ దెబ్బకి మహిళ మృతి

విశాలాంధ్ర-వాకాడు: వడదెబ్బతో మహిళ మృతి చెందిన సంఘటన నిడుగుర్తి పంచాయతీ బాలాజీ నగర్ లో చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు మండల పరిధిలోని బాలాజీ నగర్ గ్రామానికి చెందిన మల్లాపు పుట్టమ్మ(52) మంగళవారం ఉదయం గ్రామ సమీపంలోని వేరుశనగ తోటలో పనిచేస్తున్న తన భర్తకి భోజనం ఇవ్వడానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ఎండ తీవ్రతకు తాళలేక అక్కడే కుప్పకూలిపోయారు.అది గమనించిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు పుట్టమ్మను ఆసుపత్రికి తీసుకొనివెళుతుండగా మార్గం మధ్యలో పుట్టమ్మ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఒక్కో నియోజకవర్గానికి రూ. 100 కోట్లు కేటాయిస్తాం

కేంద్ర నిధులతో ప్లై ఓవర్ నిర్మాణం పూర్తి చేస్తాం -ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి -జిల్లా ప్రజలకు వెలగపల్లి పిలుపు

విశాలాంధ్ర - గూడూరు : సార్వత్రిక ఎన్నికలలో ఎంపీగా గెలిపిస్తే తిరుపతి జిల్లాలోని ఒక్కో నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులను తీసుకొస్తానని ఎన్డీయే ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు తెలిపారు. మంగళవారం గూడూరు సనత్ నగర్లోని విశ్రాంత బ్యాంకు మేనేజర్ నరసప్ప నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదిహేనేళ్లుగా ఈ ప్రాంతంతో అనుభవం ఉందన్నారు. ఎంపీగా తనను గెలిపిస్తే గూడూరు, నాయుడు పేట, వెంకటగిరి, సూళ్లూరుపేట ప్రాంతాలను కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. ఒక్కో నియోజకవర్గానికి వంద కోట్ల రూపాయలు కేటాయిస్తామన్నారు. గూడూరు పట్టణ ప్రజల చిరకాల కోరిక ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని కేంద్ర నిధులతో పూర్తి చేస్తామన్నారు. అలాగే పట్టణంలోని పెద్ద చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామన్నారు.నాయుడు కాలువకు రివిటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్ఆర్వి థియేటర్ వద్ద సబ్ వే ఏర్పాటు చేస్తామన్నారు. రెండవ పట్టణంలోని రిజర్వేషన్ కౌంటర్ తెరిపిస్తామన్నారు. చంద్రబాబు ముఖ్య ఉద్దేశ్యంతో కూటమి ఏర్పాటు చేశారన్నారు. ఐదేళ్లుగా అవినీతి, నియంతలా వ్యవసరిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించాలని కోరారు. లేనిపక్షంలో అహంకారం పెరిగిపోతుందన్నారు. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందన్నారు. మద్యపాన నిషేధం విధిస్తామని హామీ ఇచ్చి మరిచారని, దీంతో వేల సంఖ్యలో మహిళల పుస్తెలు తెగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. 75 ఏళ్ల దేశ చరిత్రలో ప్రభుత్వం తరపున బిల్లులు లేకుండా లిక్కర్ అమ్మిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలు రాష్ట్ర ఆదాయంలో నుండి చేపట్టలేకానీ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేసి కాదన్నారు. షర్మిలమ్మ, విజయమ్మకు న్యాయం చేయలేని జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకెలా జనరంజకపాలన అందిస్తారని ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపీ మూడోసారి ముచ్చటగా అధికారంలోకి రానుందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఎంపీ అభ్యర్థి అయిన నాతోపాటు, ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీల్ కుమార్ ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, నియోజకవర్గ అధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తరెడ్డి, పట్టణాధ్యక్షుడు అరికట్ల బాలకృష్ణం నాయుడు, విశ్రాంత బ్యాంకు మేనేజర్ నరసప్ప, బిందురెడ్డి, జీనత్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సదుం దౌర్జన్యకాండ ఘటనలో 18 మంది అరెస్ట్

విశాలాంధ్ర-పుంగనూరు: బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ సోమవారం రోజున సదుం మండలం ఎర్రతి వారి పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిసివై వైసిపి పార్టీల మధ్య జరిగిన దౌర్జన్యకాండ ఘటన పై సదుం ఎస్సై మారుతి 307 కింద కేసు నమోదు చేసి ఈ సంఘటనకు కారకులైన 18 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగింది వీరందరినీ రిమాండ్కు తరలిస్తున్నట్లు ఎస్సై మారుతి తెలిపారు. బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ అనుమతులు లేకుండా ఎర్ర రాతి వారి పల్లి గ్రామానికి ఎన్నికల ప్రచారానికి వెళ్లి గొడవకు కారణం కావడంతో ఆయన పైన కూడా 307 కేసు నమోదు చేయడం జరిగిందన్నారు 18 మందే కాగా మరి కొంతమంది కేసులో ముద్దాయిలుగా గుర్తించడం జరిగిందని వారందరిని త్వరలోనే అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరుగుతుందని ఎస్ఐ మార్చి పేర్కొన్నారు ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఇలాంటి గొడవలు చేస్తే వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

సంక్షేమానికి పనిచేయని బటన్లు

అమ్మ ఒడి ఊసే లేదు, డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు అందని ఆసరా



విశాలాంధ్ర - గుడిపాల : నాలుగవ విడత అమ్మ ఒడి ఊసేలేదు. 1 నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 4 వ విడత అమ్మ ఒడి కరువైంది, ఇక డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు అందని ఆసరా, గత రెండు నెలలకు మునుపే నొక్కిన ఆసరా బటన్ ఇంతవరకు పనిచేయలేదు, గుడిపాల మండలం లోని ఉన్న డ్వాక్రా గ్రూపులకు కేవలం 60శాతం మాత్రమే యస్.సి , ఎస్టి గ్రూపులకు మాత్రమే అందిన ఆసరా. ఇక 40శాతం ఓసి, బీసీ గ్రూపులకు అందని ద్రాక్ష పుల్లన లాగా ఉంది. ఎపి సిఎం జగన్ డ్వాక్రా మహిళలకు ఉత్తుత్తి బటన్ నొక్కి తీరని మోసం చేశారని వాపోయారు.

చల్లా రామచంద్రారెడ్డి గెలుపుతో పుంగనూరు అభివృద్ధి

సుబ్రమణ్యం రాజు

విశాలాంధ్ర-పుంగనూరు: తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం రాజు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పట్టణంలోని మూడు నాలుగో వార్డులలో మంగళవారం రోజున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది ఇంటింటా తిరుగుతూ మమేకమవుతూ మే 13న జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న చల్లా రామచంద్రారెడ్డికి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా సుబ్రమణ్యం రాజు మాట్లాడుతూ తెలుగు చల్లా రామచంద్రారెడ్డి ఎన్నికల్లో గెలిస్తేనే పుంగనూరు అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఐదేళ్ల అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం వలన నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కానా రాలేదన్నారు ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కొరకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళలు ప్రోత్సహించి చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందన్నారు టిడిపి నిరుపేదలకు పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటీన్ మరల చదవడం జరుగుతుందని విద్యుత్ చార్జీలు పెంచే అవకాశం ఉన్నదన్నారు ఇంటింటా ఉచిత కొళాయి ఇవ్వడంతో పాటు ఇళ్ల నిర్మాణం కొరకు కృషి చేయడం జరుగుతుందని ఇంటి స్థలాలు రెండు సెంట్లు మంజూరు చేసి పేదల సొంతింటి కల సహకారం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో నాగరాజా జ్యోతి రాజు సూర్య నాయుడు గ్రానైట్ మంజునాథ్ రమేష్ టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మూడు రాజధానులని ప్రజలకు

మూడు నామాలు పెట్టిన జగన్

టీడీపీ ప్రచారంలో మాజీ మంత్రి అమర్

విశాలాంధ్ర - పలమనేరు : మూడు రాజధానుల పేరుతో జగన్ ప్రజలకు మూడు నామాలు పెట్టాడని మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో పలమనేరు నియోజకవర్గంలో మాజీ మంత్రి అమర్నాథరెడ్డి ప్రతి మండలంలో ముమ్మరంగా పర్యటిస్తూ ప్రచార జోరును పెంచారు. అందులో భాగంగా మంగళవారం పలమనేరు మండలం కొలమాసనపల్లి పంచాయతీ కేంద్రంలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందించడంతో పాటు గ్రామ వ్యక్తిగత సమస్యలపై ఆయన అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా రత్న బయోటెక్ అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త రత్నారెడ్డితో పాటు పలువురు ప్రముఖులను కలిసి ఈ ఎన్నికలలో తనకు మద్దతు తెలపాలని ఆయన అభ్యర్థించారు.ఇక ఎర్రగుండె పల్లికి చెందిన చిన్నా, వెంకటేష్, సూరి, బాబు, సంతోష్, వినోద్, రమేష్ తదితరులు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం కొలమాసనపల్లె గ్రామ నడిబొడ్డున ఆయన ప్రసంగించారు. పన్నులు పెంచి పథకాల కట్ తప్పా జగన్ ప్రభుత్వంలో జరిగిందేమి లేదన్నారు.అన్ని రకాల ప్రజలపై భారం మోపిన సీఎం జగన్ యువత భవిష్యత్ అన్యాయం అయిపోయి వారి జీవితాలు ప్రమాదకర పరిస్థితిలోకి వెళ్లేందుకు కారణం అయ్యారన్నారు.పోలవరాన్ని పూర్తి చేయలేదని,మద్యనిషేధం పై మాట తప్పినారని ఆరోపించారు.గత ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ప్రస్తుత టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశా నిర్దేశించారు.రాష్ట్ర,యువత భవిష్యత్ బాబుతోనే సాధ్యం మని,మైనారిటీల రిజర్వేషన్ ను టీడీపీ కొనసాగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పలమనేరు మండల నాయకులు నాగరాజా రెడ్డి,గణేష్,సెల్వరాజ్,మణి తో కార్యకర్తలు పాల్గొన్నారు.

వైకాపా ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర- దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల పరిధిలోని కల్లూరు ,కల్లూరు కండ్రిగ, ఆనేపూడి, సురవు అగ్రహారం, పోలిరెడ్డి పాలెం, అక్కరపాకు, గొల్లపాలెం తదితర గ్రామాల్లో మంగళవారం జనసముద్ర నడుమున వైకాపా ప్రచారం జరిగింది. సూళ్లూరుపేట చెంగాలమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గ్రామమంతా బ్యాండ్ సెట్లు, టపాకాయలు, పూల వర్షంతో నిండిపోయింది. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సులూరుపేట ఎమ్మెల్యేగా కిలివేటి సంజీవయ్యను, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని దువ్వూరు బాలచంద్ర రెడ్డి కోరారు. వీరితోపాటు వైకాపా నాయకులు మండల కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి, మునస్వామి నాయుడు, రమణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి,గోపిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, జడ్పిటీసి రమేష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పురుషోత్తం, బాబు రెడ్డి తదితరులు ఉన్నారు.

శ్రీకాళహస్తిని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతాం: బొజ్జల సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తనకు ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇస్తే తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డిలా శ్రీకాళహస్తిని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతానని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం ఆయన తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ మేనిఫెస్టోలో ప్రధానంగా పక్కా ఇళ్ళు, శ్రీకాళహస్తీశ్వర ఆలయం, యువత ఉపాధి, వ్యవసాయం, మౌలిక వసతులు అంశాలు చేర్చారు. మేనిఫెస్టో విడుదల సందర్భంగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పేదలకు 40వేల నుంచి 50వేల పక్కా ఇళ్లతో పాటు... అవసరమైన వారికి ఇంటి స్థలం కూడా అందిస్తామన్నారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి ప్రారంభించిన శ్రీకాళహస్తీశ్వర ఆలయ మాస్టర్ ప్లాన్ ను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో స్థానికు లకు ఉచితంగా ప్రత్యేక దర్శనాలు కల్పించేలా చర్యలు చేపడతామన్నారు. శ్రీకాళహస్తికి తలమానికమైన శ్రీకాళహ స్తీశ్వర ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (స్కిట్) ఇంజనీరింగ్ కళాశాలను పునఃప్రారంభించి అనంతపురం జేఎన్ టీయూకి అనుసంధానం చేస్తామన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైద్య కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. రేణిగుంట మండలం, శ్రీకాళహస్తి పట్టణంలో స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేసి స్థానిక పరిశ్రమలతో అనుసంధానం చేస్తామన్నారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయ మాస్టర్ ప్లాన్ లో భాగంగా స్వర్ణముఖినదిని ప్రక్షాళన చేసి సుందరీకరణకు చర్యలు చేపడతామన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో కన్నలి కాలువ సమస్యను పరిష్కరించి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. మెకానిక్ పని చేసే వారికి స్థలం కేటాయించడంతో పాటు ఆటో నగర్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అవసరమైన యూనియన్లకు 20 సెంట్లు స్థలాన్ని అందజేస్తామని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చెంచయ్యనాయుడు, శోభన్ నాయుడు, గోపినాథ్, సుబ్బయ్య, కోబాకు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

-పోతుగుంట రాజేష్ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఈ నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని బాస్కరపేట, బహదూర్ పేటలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో గురించి వివరించారు. పేదల జీవితాలు బాగుపడాలంటే హస్తం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. గెలుపు, ఓటమితో పని లేకుండా ప్రజలకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

టిడిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి వారి గురువారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: టిడిపి-జనసేన-బిజెపి కూటమి అభ్యర్థులు బొజ్జల సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, వరప్రసాద్‌ను ఎంపిగా గెలిపించాలని కోరుతూ రాష్ట్ర కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌ఛార్జి రెడ్డి వారి గురువారెడ్డి ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం ఏర్పేడు మండలం, బందారుపల్లి గ్రామం నందు ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి వారి గురువారెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రతి ఒక్కరికి సైకిల్ గుర్తుకు ఓటు వేయాల్సిందిగా, బిజెపి కమలం గుర్తుకి ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. మే నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం, బిజెపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు నాయుడు బీసీ డిక్లరేషన్ ప్రకటించారని, 50 సంవత్సరాలు పైబడిన వారికి 4వేల రూపాయలు పెన్షన్ అందజేస్తారని మరెన్నో పథకాలను బీసీల కొరకు తీసుకొచ్చిన తెలుగుదేశం పార్టీ చంద్రబాబుని ఆదరించాలని, ఎన్నికల్లో స్థానిక అభ్యర్థి సుధీర్ రెడ్డిని, వరప్రసాద్ లను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ కన్వీనర్ లు రెడ్డివారి శివశంకర్, ఎం.సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు దాము, ధనంజయ రెడ్డి, శంకర్ రెడ్డి, హరి రెడ్డి, శంకర్ రెడ్డి, సుబ్బన్న, మునిరత్నం, కాటా రెడ్డి, భక్తి రెడ్డి, చిన్ను, గురవయ్య పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మండలంలో చెవిరెడ్డి లక్ష్మి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర- రామచంద్రాపురం: మండలంలోని సి కాలేపల్లి పంచాయతీలో చెవిరెడ్డి లక్ష్మీ తన తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యేగా గెలిపించాల్సిందిగా కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో మమేకమై చెవిరెడ్డి లక్ష్మీ పార్టీ కరపత్రాలు పంచుతూ.. మోహిత్ రెడ్డిని మీ బిడ్డగా భావించి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి చంద్రగిరి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా చెవిరెడ్డి కుటుంబం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అందరికీ అందుబాటులో ఉంటాడు.. మీ బిడ్డగా పిలిస్తే పలుకుతాడు... మీకు మంచి చేసినది దృష్టిలో పెట్టుకొని మోహిత్ రెడ్డిని గెలిపించాలని చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏవి బ్రహ్మానందం రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు వల్లేటి ఢిల్లీ భానుకుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, ఎంపిటిసిలు మంజుల సిద్ధారెడ్డి, ఎద్దుల రాజేష్,బి లోక నాథ్ రెడ్డి, మురుగా రెడ్డి, బాలకృష్ణ రెడ్డి,కాయం చిరంజీవి రెడ్డి, భాస్కరయ్య, మోహన్,యువనాయుకులు యశ్వంత్ రెడ్డి, చిట్టిబాబు నాయుడు, ధనుంజయ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

శ్రీవారి అనుగ్రహంతోనే గోవింద కోటి రాశాను

తొలి "గోవింద కోటి" రాసిన బెంగుళూరుకు చెందిన కీర్తన

విశాలాంధ్ర - తిరుపతి : మొట్టమొదటిసారిగా "గోవింద కోటి" రాసిన విద్యార్థిని కీర్తనకు మంగళవారం ఉదయం టిటిడి శ్రీవారి విఐపి బ్రేక్ దర్శనం కల్పించింది. బెంగుళూరుకు చెందిన ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కుమారి కీర్తన 10 లక్షల ఒక వెయ్యి 116 సార్లు గోవింద కోటిని రాసింది.ఈ సందర్భంగా కుమారి కీర్తన మీడియాతో మాట్లాడుతూ, తమ పెద్దలు, ఊరివారు చిన్నతనం నుండి రామకోటి రాయడం చూసేదానినన్నారు. మా కులదైవము అయిన శ్రీ వేంకటేశ్వరస్వామి అనుగ్రహంతోనే గోవింద కోటి రాసే అవకాశం తనకు కలగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. 2023 నవరాత్రుల నుండి గోవింద కోటిని రాయడం ప్రారంభించినట్లు చెప్పారు. స్వామి అనుగ్రహంతోనే తాను తక్కువ సమయంలో 10 లక్షల మార్లు గోవింద కోటి రాయగలిగినట్లు చెప్పారు. విద్యార్థులు, చిన్న పిల్లలు, యువతీ యువకులలో ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు గోవింద కోటి రాసే బృహత్తర కార్యక్రమాన్ని టిటిడి ప్రవేశపెట్టిన విషయం విదితమే. ఇందులో భాగంగా 10 లక్షల 1,116 సార్లు గోవింద కోటి రాసిన వారికి మాత్రమే శ్రీవారి బ్రేక్ దర్శనం, కోటి సార్లు గోవిందా కోటి రాసిన వారికి, వారితో పాటు, వారి కుటుంబ సభ్యులకు బ్రేక్ దర్శనం కల్పించాలని టిటిడి నిర్ణయించింది.

నేదురుమల్లి సమక్షంలో వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-వెంకటగిరి : వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో బాలాయపల్లి మండల వెందోటి మధు రెడ్డి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి ల ఆధ్వర్యంలో జయంపు గ్రామ పంచాయతీ చెందిన తెలుగుదేశం పార్టీ సాగునీటి మాజీ అధ్యక్షులు శివాడి సుధాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముద్ద శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారితో మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి విచ్చేసిన నాయకులకు,కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటానని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిగ భరోసా ఇచ్చారు.

టిడిపి తోనే యువత భవిష్యత్తు

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని ఎన్ఎస్పేట రామ్ నగర్ కాలనీలో టిడిపి అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష ఆధ్వర్యంలో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రజలు సైతం టిడిపి పార్టీకే ఓటేస్తామని వారికి సూచించారు. ఈ సందర్భంగా సయ్యద్ సుహేల్ భాష మాట్లాడుతూ నిరుద్యోగ యువత భవిష్యత్తు టిడిపి పార్టీతోనే ఉంటుందన్నారు. కొత్తగా ఓటు హక్కు పొందిన యువతి యువకులు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి మీ భవిష్యత్తు కు భరోసా పొందాలన్నారు. మన భవిష్యత్తు కోసం పనిచేసే తెలుగుదేశం పార్టీని మే 13న జరిగే ఎన్నికల్లో గెలిపించుకొని పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చల్లా రామచంద్రారెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గిరిబాబు సుధా సద్దాం హుస్సేన్ నూర్ సుబ్బన్న ఫయాజ్ మనీ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుండి తెలుగుదేశంలోకి చేరికలు

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : తెలుగుదేశం పార్టీ నాయకు రాలు ఇసనాక శ్రీవాణి ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని కోట పోలూరు మరియు సుగు పల్లి గ్రామాలకు చెందిన పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, 50 మంది తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ ప్రధాన నాయకులు కొండెపాటి గంగా ప్రసాద్ స్వగృహం వద్ద కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి బొమ్మన పలని తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్

విశాలాంధ్ర -రేణిగుంట : ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రకాశం జిల్లా డాక్టర్ సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి రాష్ట్ర మంత్రివర్యులు మెరుగు నాగార్జున ఎన్నికల ప్రచారం మద్దిపాడు మండలం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్, ఏం జీవ రత్నం రెడ్డి, ఎం అప్పలరాజు, వి బాల ఆంజనేయ రెడ్డి, వినేటి రెడ్డి,డి వెంకటరెడ్డి, డి గంగిరెడ్డి ,బి శ్రీనివాసులు, ఎం కృష్ణారెడ్డి, ఆర్ రమేష్ ,ఆర్ ప్రసన్న రెడ్డి ,ఆర్ అశోక్ రెడ్డి, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు. మద్దిపాడు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు మెరుగు నాగార్జునని హారతులతో స్వాగతం పలికి వారికి లభిస్తున్న పథకాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు

రాజకీయ పార్టీ అభ్యర్థులు జాగ్రత్త వహించాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర – తిరుపతి: సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ఎన్నికల బరిలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్, అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు కె. జ్యోతి, కైలాష్ వాంఖేడి, పోలీస్ అబ్జర్వర్ అరవింద్ సాల్వేల్ లతో కలిసి ఎన్నికల ప్రక్రియ, నియమ నిబంధనలు, ఎన్నికల కోడ్, ఎక్స్పెండిచర్ తదితర అంశాలపై తిరుపతి పార్లమెంటు నియోజక వర్గం రాజకీయ పార్టీ అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ వారి మార్గదర్శకాలకు లోబడి ప్రతి రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో సజావుగా జరిగేలా అందరు సహకరించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఈ ఒకటవ తేదీ నుంచి బిఎల్ఓ ద్వారా ఇంటింటికి ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ కు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలోని పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ తదితర ఏర్పాట్లను పగడ్బందీగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎక్స్పెండిచర్ విషయంలో జాగ్రత్త వహించి ఎన్నికల వ్యయంకు సంబంధించిన ప్రతి పైసా కూడా జాగ్రత్తగా ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే రాజకీయ సమావేశాలు నిర్వహించుకొనుటకు, ప్రసార మాధ్యమాల్లో రాజకీయ ప్రకటనలకు సంబంధించి సంబంధిత అధికారుల దగ్గర అనుమతి తప్పనిసరిగా పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పెంచల్ కిషోర్, జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి చరణ్, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం రాజకీయ పార్టీ అభ్యర్థులు, తదితరులు ఉన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి శ్రీనివాసులు రెడ్డి ప్రచారం

విశాలాంధ్ర-వెంకటగిరి: ఇండియా కూటమి. ఉమ్మడి అభ్యర్థిగా వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేయుచున్న పంట శ్రీనివాసరెడ్డి వెంకటగిరి కొత్త బస్టాండ్ నుంచి పోలేరమ్మ ఆర్చి మీదుగా తూర్పు వీధి భ్రమరాంబ థియేటర్ వరకు ప్రచారాన్ని నిర్వహించారు ప్రతి షాపు వద్ద కరపత్రాలు పంచుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు జాతీయస్థాయిలో కాంగ్రెస్ బిజెపి పార్టీలు అధికారం కోసం పోటీపడుతున్నాయని ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని మోడీ ప్రధానమంత్రి అయినప్పటినుండి దేశ ప్రజలను వచ్చే అబద్ధాలతో మోసం చేస్తున్నారని ఈ పార్టీని ఇకమీదట ప్రజలు విశ్వసించాలని తెలిపారు వెంకటగిరి అభివృద్ధి కోసం ఆనాడు ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా బెల్ ఫ్యాక్టరీ నిర్మిస్తే తర్వాత వచ్చిన ప్రభుత్వాలు అభివృద్ధి చెందించకుండా నాశనం చేశాయని కేంద్రంలో అధికారంలోకి రాగానే ఇంటికొక ఉద్యోగం వచ్చే విధంగా ఆ ఫ్యాక్టరీ పున్ర నిర్మాణం జరుగుతుందని తెలిపారు తమ మేనిఫెస్టోలో ప్రతి మహిళా అకౌంట్లో ఒక లక్ష రూపాయలు రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ గిట్టుబాటు ధర వచ్చే విధంగా చట్టాన్ని తీసుకొని వస్తామని విద్యా వైద్యంపై దృష్టి సారించి వాటిని పేద ప్రజలకు మరింత చేరువ ఎలా చేస్తామని తెలిపారు ఇల్లు లేని పేద కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల ఇంటి నిర్మాణం కోసం అందిస్తామని విద్యార్థుల స్కాలర్షిప్లను పెంచి వారికి సకాలంలో అందజేస్తామని, ప్రత్యేక హోదా పది సంవత్సరాలు గ్యారెంటీ, కేజీ టు పీజీ ఉచిత విద్య వృద్ధులకు 4000 పెన్షన్ వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్, ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలు వేతనం,, మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షలు రాష్ట్రం ద్వారా రెండు లక్షల 25 వేల ఉద్యోగాలు కల్పించనున్నారు.

ముస్లిం , మైనారిటీలకు టిడిపి పై అపోహలొద్దు :పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర – పాకాల : రాష్ట్రంలోని ముస్లిం, మైనారిటీల సంక్షేమం అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని దీనిపై వారికి ఎలాంటి అపోహలు అవసరం లేదని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక పట్టణంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో టిడిపి ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పులివర్తిసుధారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బిజెపితో పొత్తు పెట్టుకున్న నేపథ్యంలో ముస్లిం, మైనారిటీలు టిడిపి పై అపోహ పడుతున్నారని ఎలాంటి అపోహలు అవసరం లేదని స్పష్టం చేశారు. రాజ్యసభలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సి ఏ ఏ బిల్లుకు వైకాపా ప్రభుత్వం మద్దతు ప్రకటించినా టిడిపి మాత్రం దీనిని వ్యతిరేకిస్తూ కోర్టులో కేసు వేయడమే ఎందుకు నిదర్శనం అన్నారు. 2014 నుంచి 2019 వరకు టిడిపి ఎన్ డి ఏలో భాగస్వామి గా ఉన్నప్పటికీ రాష్ట్రంలో ముస్లింల, సంక్షేమం అభివృద్ధి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు దుల్హన్ పథకం ద్వారా వివాహం జరుపుకునే పేద ముస్లింలకు ఆర్థిక సాయం అందించిందన్నారు .రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో రంజాన్ తోఫా అందజేసిందని,. ఇమామ్ లకు , మౌజమ్ లకు నెలనెలా వేతనం చెల్లించిందని హజ్ యాత్రకు వెళ్లే భక్తులకు ఆర్థిక సాయం చేసిందని,. సొంతంగా దుకాణాలను జరుపుకునే ముస్లింలకు సబ్సిడీ రుణాలను అందజేసిందని గుర్తు చేశారు. అయితే వైకాపా ప్రభుత్వం వాటన్నింటిని నిలిపివేసిందని టిడిపి మళ్లీ అధికారంలోకి వస్తే వాటిని తిరిగి పునరుద్ధరిస్తామని తెలిపారు. సమావేశానికి హాజరైన ముస్లిం ,మైనారిటీ సోదరులందరూ ఈ విషయాన్ని తమ కుటుంబ సభ్యులకు, బంధువులందరికీ తెలియజేసి తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పది సంవత్సరాలుగా కొనసాగుతున్న వ్యక్తి కనిపించిన దేవుడి కల్లా మొక్కుతూ దైవభక్తి నటిస్తూ పంచభూతాలను మింగేసే రకమని , తన భర్త పులివర్తి నాని అందుకు పూర్తిగా భిన్నంగా ఉంటాడని అవి నీతికి వ్యతిరేకమని ఈ విషయాన్ని నియోజకవర్గ ప్రజలందరూ గుర్తుంచు కోవాలన్నారు. ఒకసారి పులివర్తినానికి అవకాశం ఇచ్చి చూడాలని ప్రజలను కోరారు. జడ్పిటిసి సంగా పద్మజా రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైకాపా ఓటమి ఖాయమని వారికి తెలిసిపోయిందని కావున ఎన్నికలలో అక్రమ మార్గాలలో గెలవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని దీనిని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గుర్తించుకొని నేటి నుండి పోలింగ్ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులు ,టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో టీడీపీ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర – వి.కోట : మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటా సూపర్ సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలు పంచుతూ తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ని అలాగే ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాద్ రావును గెలిపించాలని కోరుతున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ధన్నుపురం, పట్రపల్లి, గాండ్లపల్లి కొత్తూరు తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థి స్తున్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, అఖిల్ అహ్మద్, పెయింటర్ అమానుల్లా, ఆరిఫ్, జియ, సురేంద్ర, మంజు, లక్ష్మణ్, మురుగేష్, ముకుంద నాయుడు సతీష్, అమర, తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుకు ఓటు వేసి సుధీర్‌రెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : ఈ నెల 13వ తేదిన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎన్‌డిఏ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటర్లను అభ్యర్థించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని, శ్రీకాళహస్తి మండలం, చుక్కల నిడిగిండ్లు, తొండమనాడు, సుబ్బనాయుడు కండ్రిగ, రామలింగాపురం, ఎగువీధి గ్రామలలో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ తేదిన జరిగే ఎన్నికల సంగ్రామంలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించి, బొజ్జల గోపాలన్న పాలనను మళ్లీ తీసుకురావాలని ఓటర్లను కోరారు. రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారని, వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపించాలి. తెలుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలందరు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉందన్నారు. వైసిపి నాయకుల బెదిరింపులకు వాలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దు. ప్రజలకు సేవచేసే వాలంటీర్లు ను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించం. వాలంటీర్లు యధావిధిగా చంద్రబాబు గారు కొనసాగిస్తారని, వారికి రెట్టింపు జీతాలు పెంచుతామని చంద్ర బాబు హామీ ఇచ్చినట్లు చెప్పారు. మీకు ఏ సమస్య వచ్చినా, కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని సుధీర్‌రెడ్డి తెలిపారు.

దక్కిలి మండల గ్రామాల్లో నాయకులు విస్తృత పర్యటన



విశాలాంధ్ర-వెంకటగిరి : వెంకటగిరి నియోజవర్గం దక్కిలి మండలం తీర్థం పాడు గ్రామ పంచాయతీ హరిజనవాడలో టిడిపి నాయకులు ఉమ్మడి నెల్లూరు జిల్లా మాజీ టిడిపి ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ మేరుగా రామకృష్ణ మరియు దళిత నాయకులు పాల్గొన్నారు. దళిత గ్రామాల్లో పర్యటిస్తూ భావితరాల భవిష్యత్తు కోసం మరియు నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేయాలని దళిత ఓటర్లను కోరారు చంద్రబాబు నాయుడు గారు సీఎం అవ్వాలంటే తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీ కురుగొండ్ల రామకృష్ణ అదేవిధంగా బిజెపి బలపరిచిన ఎంపీ అభ్యర్థి శ్రీ వరప్రసాద్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని దళిత నాయకులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో తీర్థం పాడు గ్రామ దళిత నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా యువత పాల్గొన్నారు.

వాలంటరీ సేవలు..సంక్షేమ పథకాలు అందాలంటే వైకాపా గెలవాలి

విశాలాంధ్ర – వి.కోట : మండల పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో ముందంజలో ఉంది. మంగళవారం మండలంలోని జవుని పల్లి పంచాయతీ లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడప గడపకూ ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా వాలంటరీల సేవలు నిశ్వార్థంగా కావాలంటే సంక్షేమ పథకాలు శాశ్వతంగా అందాలంటే ఫ్యాను గుర్తుకే ఓటువేసి ఎమ్మెల్యే గా వెంకటేగౌడ కు ఎంపీ గా రెడ్డెప్ప కు ఓట్లు వేసి ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి ని గెలిపించాలని ఎంపీపీ యువరాజ్, ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడ భార్య పావనీగౌడలు కోరుతున్నారు. నియోజకవర్గంలో ని ఏ గ్రామానికి వెళ్లినా సిసి రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాలలు, రైతుభరోసా కేంద్రాలు, సచివాలయాలు ను నిర్మించి గ్రామాల్లో అనేక వసతులు కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు చెప్పున వేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భారతమ్మ చలపతి,ఉప సర్పంచ్ శీనా రెడ్డి, ఎంపీటిసి శివరంజనీ ఆనంద్ తో కలసి జవునిపల్లి పంచాయతీ లోని కె. నక్కనపల్లి, దొమ్మరిమిట్ట, చింతలగుంట, జవునిపల్లి, మావత్తూరు, ఎగువపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. అలాగే ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ ఛైర్మెన్ జి. శ్రీనివాసులు ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన వెంట ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి ఛైర్మెన్ అమర్నాథ్, వైకాపా యువనాయకులు బాలాజీ, స్థానిక నాయకులు టి. ఎన్. గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇది విశ్రాంతి భవనమా..కట్టలదొడ్ల భవనమా.?

విశాలాంధ్ర –పుత్తూరు టౌన్: పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో పుత్తూరు తాసి ల్దార్ కార్యాలయం వైయస్సార్ విశ్రాంతి భవనం ఏర్పాటు చేశారు ప్రధానంగా తిరుపతి తుడా పట్టణ అభివృద్ధి సంస్థ వారు ద్వారా ప్రజలకు విశ్రాంతి కొరకు కోట్ల రూపాయలు వెచ్చించి భవనాలు ఏర్పాటు చేస్తే ఇప్పట్లో వేసవికాలంలో ఎర్రటి ఎండల్లో నిత్యం ప్రజలు ఇటు పుత్తూరు తాసిల్దార్ కార్యాలయం కి మున్సిపాలిటీ కార్యాలయానికి వస్తూ పోతూ ఉంటున్నారు కనీసం ఈ వేసవికాలంలో విశ్రాంతి తీసుకున్న దానికి వృద్ధులు మహిళలు వికలాంగులు గర్భిణీ స్త్రీలు రైతన్నలో చాలామంది తమ పనులు నిమిత్తం వస్తూ ఉంటే కాస్త విశ్రాంతి తీసుకోవాలని పరిస్థితి ఏర్పడుతున్నాయి అయితే విశ్రాంతి తీసుకోలేని సమయంలో చుట్టూ ఉన్న చెట్లను నరికి వేయడం ఇదంతా ఒకే అయితే ఇదంతా ఒక ఎత్తు అయితే మరోపక్క పుత్తూరు పాత తాసిల్దార్ కార్యాలయం తొలగించారు అందులో ఉన్న విలువైన వస్తువులను భద్రపరచడానికి స్థలము లేక తిరుపతి తుడా పట్టణ అభివృద్ధి సంస్థ వైయస్సార్ విశ్రాంతి భవనం ఏర్పాటు చేస్తే అందులో కొయ్యలు తలుపులు ఇనుప కడ్డీలు నానా రకాలను అందులో వేశారు వేయడమే కాకుండా తాళాలు వేయడం జరిగింది దీనిపైన జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘం జిల్లా కార్యదర్శి వై నందయ్య ఆవేదన వ్యతిపరిచారు ఆయన మార్లు సంబంధించిన జిల్లా శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోలేక ఎన్నికల దృష్టిలో ఉండాలని నిర్లక్ష్యం ఇస్తున్నారు అయ్యా ఈ వేసవికాలంలో ఎర్రటి ఎండల్లో ప్రజలు నానా అవస్థలు పడుతుంటే ఎవరు పట్టించుకోలేని పరిస్థితి అధికారులు మాత్రం ఏసీలో ఫ్యాన్ లో కింద జజ్జగా కూర్చొని తమ విధి విధానాలు చేసుకొని పోతున్నారు కానీ ప్రజలు నానా అవస్థ పడుతున్న ఎవరు పట్టించుకోరు ఇప్పటికైనా సంబంధించిన జిల్లా శాఖ అధికారులు స్పందించి తమ విశ్రాంతి భవనాన్ని తెరవాలని స్థానికులు కోరుతున్నారు లేనిపక్షంలో ప్రజా సంఘాలతో అందరూ కలిసికట్టుగా ఉద్యమం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

ఎన్నికల కమిషన్ వైఫల్యంతోనే పుంగనూరులో అరాచకాలు

అభ్యర్థులకు జెడ్ కేటగిరీ భద్రత ఇవ్వండి -బిసివై పై దాడి చేసిన వారిపై తగు చర్యలు తీసుకోండి: సిపిఐ

విశాలాంధ్ర - చిత్తూరు : దేశవ్యాప్తంగా సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని ఎన్నికల కమీషన్ భావిస్తున్నా పుంగనూరు లాంటి చోట్ల ప్రత్యేకదృష్టి పెట్టకపోవడంతోనే ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులపై దాడులు జరుగుతున్నాయని సదుంలో సోమ వారం రాత్రి జరిగిన సంఘటనతో రుజువైందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, సహాయ కార్యదర్శి టి.జనార్ధన్‌లు పేర్కొ న్నారు. పుంగనూరులో అధికారపార్టీకి పోలీసులు మరియు కొందరు అధికా రులు కొమ్ము గాస్తున్న నేపద్యంలో ఇటీవల బదిలీలు జరిగినా ఇంకనూ మార్పు రా లేదంటే ప్రజాస్వామ్యం ఇంకనూ పునరుద్దరణ జరగలేదని భావించాల్సి వస్తుందని అన్నారు. కనుక ఎన్నికలు సజావుగా జరగాలంటే అభ్యర్థులకు జెడ్ కేటగరీ భద్రత కల్పించాలని' అలాగే పూర్తిస్థాయి నిఘాను ఏర్పాటు చేసి ప్రయివేటు ఆస్తులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సదుంలో జరిగిన సంఘటన నేపద్యంలో బాధ్యులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఓటమి అంచున వున్న వారే దాడులకు పురిగొల్పే ప్రమాదం వుంటుందని వారు పేర్కొన్నారు. పుంగనూరు ను సమస్యాత్మక ప్రాంతంగా ఎన్నికల కమిషన్ భావించి ఎన్నికల షెడ్యూల్ లో మార్పు చేసి ప్రత్యేకంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

సీఎం జగనన్నకు ప్రజల ఆశీర్వాదం

అభివృద్ధిని చూసి నా కుమార్తెను గెలిపించండి

-డిప్యూటీ సీఎం నారాయణస్వామి

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జగనన్న హయాంలోనే జరిగిందని సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజలు జగనన్నను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొల్లాగుంట పంచాయతీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కోట్లాది కుటుంబాలకు సీఎం జగన్మోహన్‌రెడ్డి మేలు చేశారన్న సంగతి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారన్నారు. జగనన్న చేసిన అభివృద్ధి జ్ఞాపకాన్ని ఏ కూటమి తొలగించలేదన్నారు.రాష్ట్రాన్ని 14 ఎళ్లు రాష్ట్రాన్ని పరిపాలించానని గొప్పలు చెప్పుకుంటున్న చంద్రబాబు కూటమిని ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించడం బాయమన్నారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతో పేదలకు ఆర్థిక భరోసా లభించిందన్నారు.జగన్మోహన్‌రెడ్డి పేదలకు చేసిన తప్పకుండా అదినెరవేర్చి హామీఇచ్చాడంటే. చూపిస్తారన్నారు.మీ ఇంట్లో మంచి జరిగి ఉంటే ఓటు వేయండని కోరుతున్న తమ్ముల్న నాయకుడు జగనన్న మాత్రమేనని అన్నారు.ఐదేళ్ల పాలనలో గ్రామాల రూపురేఖలు మారిపోయాయని, తెలిపారు. ఓట్ల కోసం ఇష్టం వచ్చిన హామీలిచ్చి ఆ తరువాత విస్మరించిన ఘనత చంద్రబాబుకు మాత్రమే దక్కుతుందన్నారు.ఇంటి వద్దకు పింఛన్లు అందకుండా చేసిన ఘనుడు కూడా చంబ్రాబు అన్నాడు. అదే బాటలో జీడీనెల్లూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి థామస్ ఉంటున్నారని, నియోజకవర్గంలో ఏ గ్రామాల్లో ఏ సమస్య ఉందో తెలియదుకానీ, రాత్రికి రాత్రే గ్రామాలకు వెళ్లి వందో రెండు వందలో ఇచ్చి మభ్యపెడుతున్నారని అన్నారు. చెన్నైలో ఆడబిడ్డల పిండాలను అడ్డుపెట్టుకుని వేల కోట్లు దండుకుంటున్న థామస్కు అభివృద్ధి అంటే తెలియదని విమర్శించారు. కాసుల కోసం ఓట్లు అమ్ముకునే రోజులు పోయాయని, నేడు ప్రత ఒక్కరూ తమకు జరిగిన అభివృద్ధిని చూసి ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు.-తాను చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండిరాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా కొల్లా గుంట గ్రామ పంచాయతీకి చేసిన అభివృద్ధినిచూసి ఓట్లు వేయాలని కోరారు.... గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.18 కోట్లు వెచ్చించి కొల్లాగుంట పంచాయతీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దానని గుర్తు వేశారు. నేను చేసిన అభివృద్ధిని చూసి నా కుమార్తె కృపాలక్ష్మిని మీ అడబిడ్డగా, మీ ఇంటి బిడ్డగా భావించి ఎమ్మెల్యేగా గెలిపించాలని పిలుపునిచ్చారు.-గజమాలలతో ఘన స్వాగతాలు కొల్లాగుంట పంచాయతీకి ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళ త్తూరు నారాయణస్వామికి వైఎస్సార్సీపీ శ్రేణులు గజమాలలతో ఘనస్వాగతం పలికాలు. అలాగే మహిళలు ఇంటింటా మంగళహారతులు పట్టి, పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అత, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్రాజు, మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, సర్పంచ్ దివ్య, ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, రాష్ట్ర మొదలియార్ సంఘం డైరెక్టర్ సుగుణమ్మ. మాజీ సర్పంచ్ మునికృష్ణ, సుబ్రమణ్యం, ఆర్. బాపూజీ నందగోపాల్, కే.రూపనాథన్,మోహన్, రవి, లవకుమార్,గాంధీ, గోవింధన్, ఆశోక్, ఎంజీ లవకుమార్, అయ్యప్ప, చిన్నబ్బ, మురగయ్య, శ్యామ్, సుబ్రమణ్యం, గోపి, ప్రసాద్ పలువురు పాల్గొన్నారు.

వారి సేవలు అమూల్యం

ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కె. సంతోష రావు

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ చీఫ్ జనరల్ మేనేజర్లుగా పదవీ విరమణ చేస్తున్న వి. సురేష్ కుమార్, కే. విజయ్ కుమార్ రెడ్డి, జనరల్ మేనేజర్ బి. చంద్రశేఖర రావుల సేవలు అమూల్యమైనవని ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో వారు వినియోగదారులకు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.అనంతరం ఏపీఎస్పీ డీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని అనెక్స్ బిల్డింగ్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో డైరెక్టర్లు ఎన్వివిఎస్ సుబ్బరాజు, కె. శివప్రసాద రెడ్డి లు మాట్లాడుతూ సురేష్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర రావులు సిబ్బందితో మమేకమై విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి తమ వంతు చేయూతను అందించారని తెలిపారు. వారి శేష జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. చీఫ్ జనరల్ మేనేజర్ల హోదాలో పదవీ విరమణ పొందిన వి. సురేష్ కుమార్, కే. విజయ కుమార్ రెడ్డి, జనరల్ మేనేజర్ హోదాలో పదవి విరమణ పొందిన బి. చంద్రశేఖర రావులు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో విధుల నిర్వహణలో తమకు సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని సంస్థ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలు, దుశ్శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, డి.ఎస్. వర కుమా ర్, పి. అయూబ్ ఖాన్, కె. గురవయ్య, వై. లక్ష్మీ నరసయ్య, కె.ఆర్. ఎస్. ధర్మ జ్ఞాని, సిజియం (ఎఫ్ఎసి) కె. ఆది శేషయ్య, ఓఎస్ డి శ్రీనివాసులు, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, శోభా వాలెం టీనా, మురళి, సురేంద్ర రావు, గోపాల కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాసులు, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ యం. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే టిడిపి లక్ష్యం



విశాలాంధ్ర - చిత్తూరు: ప్రజా సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని మాజీ మేయర్ కటారి హేమ లత, గురజాల ప్రతిమలు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని గంగనపల్లి, కమ్మయ్య నాయుడు కాలని, సంతపేటలలో ఇంటింటా ఎన్నికల ప్రచారంలో ఉమ్మడి పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు గురజాల జగన్మోహన్, దగ్గు మల్ల ప్రసాద్ రావు లకు సైకిల్ గుర్తుపై అమూల్యమైన ఓట్లను వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వరదరాజులు, కందా, మాజీ కౌన్సిలర్ కుప్పన్, నేతలు గోపి, కిషోర్, గిరి, దేవా, జాని, దేవేంద్ర, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మే డే ను విజయవంతం చేయండి

ఏఐటియుసి నగర కార్యదర్శి ఎన్ డి రవి

విశాలాంధ్ర -తిరుపతి : ప్రపంచ కార్మిక దినోత్సవం మే ఒకటవ తేదీన జరిగే 138వ మే డే ఉత్సవాలను నగరంలోని అన్ని ప్రాంతాల్లో ప్రతి కార్మిక సంఘం తమ వంతు బాధ్యతగా ఎర్రజెండాలు ఎగురవేసి మేడే ఉత్సవాలను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల స్ఫూర్తితో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రతి ఒక్కరు మేడే సందర్భంగా ఎర్రజెండా రెపరెపలను ఎగరేస్తూ పండుగ వాతావరణంలో జరుపుకోవాలని అందరికీ విన్నవిస్తూ ప్రతి కార్మికునికి ముందస్తుగా మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.

రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

చిత్తూరు కాంగ్రెస్ అభ్యర్థి టిక్కీ రాయల్

విశాలాంధ్ర- చిత్తూరు: రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చిత్తూరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టిక్కి రాయల్ తెలిపారు. మంగళవారం చిత్తూరు నగరంలోని మిట్టూరు తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిక్కీ రాయల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి జరుగుతుందని ఆర్థికంగా పురోభివృద్ధి సాధ్యమవుతుందని, వెనుకబడిన రాయలసీమ ప్రాంతం అభివృద్ధి చెందునని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన వెంటనే మొదటి సంతకంగా 10 సంవత్సరాల గ్యారెంటీతో రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వబడుతుందని తద్వారా పరిశ్రమలు వచ్చి ఉపాధి అవకాశాలు పెరుగుతా యన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. కాబట్టి ప్రజలందరూ విజ్ఞులై నిజాయితీతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఉదయ్ కుమార్, మధు కుమార్, సుమంత్, ఐజాక్ బాబు, ధనలక్ష్మి ,సుబ్బయ్య చందన, తోపాటు పలువురు కాంగ్రెస్ సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి కోసం సిపిఐ నాయకుల ప్రచారం

విశాలాంధ్ర - వెంకటగిరి: ఇండియా కూటమి వెంకటగిరి కాంగ్రెస్ అభ్యర్థి పంట శ్రీనివాస రెడ్డి ఈరోజు వెంకటగిరి టౌన్ లోని బొప్పాపురం బంగారు పేట ప్రజల సమస్యలను తెలుసుకొని రేపు జరగబోయే ఎలక్షన్ ని ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి అయిన శ్రీనివాసరెడ్డి గెలిపించినట్లయితే గత ప్రభుత్వాలు విభజన హామీలు మరిచి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఆంధ్ర ప్రజల్ని మోసాన్ని ఎండగడుతూ ఈసారి ఇండియా కూటమి ప్రభుత్వం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించినట్లయితే విభజన హామీలన్నీ నెరవేరుస్తూ అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో వెంకటగిరి కి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులన్ని కంప్లీట్ చేస్తుందని ఇండియా కూటమి వెంకటగిరి అభ్యర్థి అయిన పంట శ్రీనివాసరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ గారు వారి అనుబంధ సంస్థలైన ఏఐవైఎఫ్ జై కృష్ణ టౌన్ సెక్రటరీ శివ వీధి వ్యాపారుల సంఘం మునీంద్ర, రైతు కూలీ సంఘం కచేపల్లి అంకయ్య బలపరుస్తూ తదితరులు వామపక్ష పార్టీలు పాల్గొని ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని వెంకటగిరి ప్రజల్ని విజ్ఞప్తి చేశారు.